




https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY








సంపుటి 11 | సంచిక 33 | కర్నూలు | మంగళవారం మార్చి 10 2026 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


# శ్రీవారికి అపచారం చేస్తే ఊరుకునేది లేదు

లడ్డూ కల్తీపై ఇంకా సిగ్గులేకుండా మాట్లాడుతున్నారు
గతంలో జరిగిన పొరపాట్లు లేకుండా పట్టాదార్ పాస్ పుస్తకాలు
నంద్యాల జిల్లా పర్యటనలో సిఎం చంద్రబాబు








నంద్యాల,మార్చి9(శ్రీచక్ర) : శ్రీవారికి అపచారం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని, మతవిద్వేషాలను రెచ్చగొట్టాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరోమారు హెచ్చరించారు. లడ్డూ కల్తీపై ఇంకా సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని మండిపడారు. సోమవారం డోన్ నియోజకవర్గంలోని కొత్తబురుజు గ్రామంలో ముఖ్యమంత్రి పర్యటించారు. రైతులకు నూతన పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. పాస్‌పుస్తకాలు, సర్వే రాళ్లపై జగన్ ఫొటోలు ఉండటం ఏంటి అని ప్రశ్నించారు. ఇదేంటని అడిగితే బాధితులపైనే కేసులు పెట్టారని విమర్శించారు. వైసీపీ హయాంలో జరిగిన తప్పులను సరిచేస్తున్నామని చెప్పారు. రికార్డులు తారుమారు చేయకుండా పకడ్బంధీగా పాస్‌పుస్తకాలు ఇస్తున్నామని, క్యూఆర్ కోడ్‌తో పాస్‌పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఎవరు తప్పు చేసినా వెంటనే తెలుస్తుందన్నారు. ఒక్కపైసా కూడా అవినీతి లేకుండా పట్టా ఇప్పించే బాధ్యత తమదని స్పష్టం చేశారు. సమస్యలన్నీ పరిష్కరించాకే కొత్త పాక్ బుక్స్ ఇస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఎక్కడా తప్పులు జరగకుండా చూస్తామని సీఎం అన్నారు. గత ఐదేళ్ల దుర్మార్గ పాలన సాగిందని సీఎం విమర్శించారు. ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని అడ్డుపెట్టుకుని అడ్డగోలుగా వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీవారి ప్రసాదాన్ని కూడా కల్తీ చేశారని సీఎం ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వం తిరుమల పవిత్రతను దెబ్బతీసే ప్రయత్నం చేసిందని విమర్శించారు. సీబీఐ రిపోర్ట్ ఇచ్చినా లడ్డూ కల్తీపై తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన వెంటనే తిరుమలపై దృష్టి పెట్టానని సీఎం తెలిపారు. కల్తీ మద్యంతో చాలా మంది చనిపోయేలా చేశారని ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. హంద్రీనీవాతో తాగునీరు, కుప్పానికి కూడా నీళ్లు ఇచ్చామని చెప్పారు. రాయలసీమలో ప్రతి ఎకరానికి నీళ్లు ఇవ్వాలనేది తన సంకల్పమని పేర్కొన్నారు. మాజీ మంత్రి వివేకాను దారుణంగా చంపారని.. నాన్న లేరు చినాన్న కూడా లేరంటూ డ్రామాలు ఆడారని సీఎం విమర్శించారు. నారాసుర రక్తచరిత్ర అంటూ తన చేతిలో కత్తి పెట్టారని ఆరోపించారు. జగన్ మాటలు నమ్మి 2019లో తనకు ఓటు వేయలేదని చెప్పారు. తప్పును కప్పిపుచ్చుకోవడానికి ఎదురుదాడి చేస్తున్నారని ముఖ్యమంత్రి వ్యాఖ్యలు చేశారు. డబ్బు మీద ఆశతో ఒక్కరి కంటే ఎక్కువ మందిని కనడం లేదని ముఖ్యమంత్రి అన్నారు. ఇప్పుడు ఇద్దరి కంటే ఎక్కువ మందిని కనాల్సిన అవసరం వచ్చిందని తెలిపారు. పెద్ద కుటుంబానికి ఎక్కువ సహాయం చేసేలా పథకాలు తీసుకొస్తామన్నారు. రైతే రాజు కావాలని.. రైతు అప్పులపాలు కావడానికి వీల్లేదన్నారు. దీపం పథకం ద్వారా మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని అన్నారు. గత పాలనకు ఈ పాలనకు తేడా ఏంటో ప్రజలే గమనించాలన్నారు. ఇప్పుడు రాష్ట్రానికి పెట్టుబడులు పెద్ద ఎత్తున వస్తున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు పూర్కొన్నారు. కాగా.. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హార్టికల్చర్ పంటల ఉత్పత్తుల స్టాళ్లను ముఖ్యమంత్రి పరిశీలించారు. ఫ్రూట్ కవర్ల వాడకం వల్ల పండ్లకు మంచి ధర లభిస్తుందని హార్టికల్చర్ అధికారులు తెలిపారు. దీనిపై రైతులకు మరింత అవగాహన కల్పించాలని సీఎం అధికారులకు ఆదేశించారు. కవర్ తొడిగిన పండ్ల నాణ్యతను, కవర్ లేని పండ్ల నాణ్యతను సీఎం స్వయంగా పరిశీలించారు. జిల్లాలో మంచి రేట్లు రావడానికి వివిధ వెరైటీల పంటలను ప్రోత్సహించాలని సూచించారు. భూగర్భ జలాల స్థాయిలు పెరిగేలా నీటి సంరక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.

# జగన్ హయాంలో ఐదేళ్లపాటు చెత్తపాలన సాగించారు..

## మంత్రి నారాయణ ధ్వజం




నెల్లూరు, మార్చి9(శ్రీచక్ర) : వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ప్రభుత్వం చెత్త ప్రభుత్వమని ఎద్దేవా చేశారు. వైసీపీ హయాంలోని ఐదేళ్లపాటు చెత్తపాలన సాగించారని సెటైర్లు గుప్పించారు. ఈరోజు(సోమవారం) నెల్లూరు జిల్లాలో పర్యటించి, పలు కార్యక్రమాల్లో మంత్రి నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఏపీలో కోటి 53లక్షల టన్నుల చెత్త నిల్వలు పేరుకుపోయాయని అన్నారు. మొత్తం చెత్తని క్లియర్ చేయమని సీఎం చంద్రబాబు ఆదేశించారని మంత్రి నారాయణ అన్నారు. ఇప్పటికీ కోటీ 15లక్షల టన్నుల చెత్తను క్లియర్ చేశామని తెలిపారు. హయాంలో 10 వేస్ట్ ఎనర్జీ పవర్ ప్లాంట్లు మొదలుపెట్టామని.. రెండు పూర్తి చేశామని స్పష్టం చేశారు. జగన్ హయాంలో మిగిలిన వాటిని పూర్తిచేసి ఉంటే, ఈ పరిస్థితి ఉండేది కాదని చెప్పుకొచ్చారు. ఏపీలోని ప్రధాన నగరాల్లో పీపీపీ పద్ధతిలో వేస్ట్ ఎనర్జీ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# మహిళల గురించి జగన్ మాట్లాడడం హాస్యాస్పదం: మంత్రి సవిత




పెనుకొండ, మార్చి 09:(శ్రీచక్ర) వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత మరోసారి నిప్పులు చెరిగారు. సోమవారం శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి సవిత మాట్లాడుతూ.. వైఎస్ జగన్ మహిళల గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నిండు అసెంబ్లీలో తల్లి లాంటి నారా భువనేశ్వరిని అవమానించారంటూ మండిపడ్డారు. సొంత తల్లి, చెల్లికి, చిన్నాన్న కుమార్తెకు న్యాయం చేయని వ్యక్తి వైఎస్ జగన్ అని అభివర్ణించారు. ఇంట్లో వారిని బజారు పాలు చేశారంటూ జగన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లి, పులివెందులలో మహిళలపై జరిగిన అత్యాచారాలు, దారుణాలు అంతా చూశారన్నారు. మహిళా ద్రోహి సీఎం చంద్రబాబు అంటూ జగన్ మాట్లాడడం దుర్మార్గమని పేర్కొన్నారు. ప్రశ్నిస్తే మహిళలపై కూడా కేసులు పెట్టారంటూ సీఎంగా జగన్ వ్యవహరించిన తీరును ఈ సందర్భంగా మంత్రి సవిత తూర్పారబట్టారు. హిందువులు, మహిళలు, బీసీల అభివృద్ధి అంటే సరిపోదంటూ జగన్‌కు చురకలంటించారు. మీ హయాంలో జరిగిన అరాచకాలపై నివేదిక తయారు చేసి గవర్నర్‌కు ఇప్పటికే అందజేశామన్నారు. రాయలసీమ సాగునీటి గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీ నేతలకు లేదని కుండ బద్దలు కొట్టారు. వారు రాయలసీమ ద్రోహులున్నారు. ఏ రోజు ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదంటూ వైసీపీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డైవర్షన్ పాలిటిక్స్ కోసం వైసీపీ నాయకులు సభలు నిర్వహిస్తున్నారని విమర్శించారు. అయితే ప్రజలు, మహిళలు చాలా క్లారిటీగా ఉన్నారు. మహిళా సాధికారత గురించి ఆలోచించింది పూలే ఆ తర్వాత డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ అని మంత్రి సబితా తెలిపారు. ఇప్పుడు ఎన్టీఆర్ తర్వాత చంద్రబాబు మాత్రమే మహిళా సాధికారత కోసం పని చేస్తున్నారని స్పష్టం చేశారు. మహిళలకు అన్ని అంశాల్లో ప్రాధాన్యత కల్పించింది సీఎం చంద్రబాబేనని పేర్కొన్నారు. ప్రతి ఇంటా మహిళా ఎంటర్‌ప్రెన్యూర్ రావాలన్నదే చంద్రబాబు లక్ష్యమని స్పష్టం చేశారు.


## ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో మరో కీలక పరిణామం

అమరావతి, మార్చి 9(శ్రీచక్ర) : ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుపై జగన్ హయాంలో ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ కేసును సీబీఐకు బదలాయించాలని మంగళగిరి మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి వేసిన పిటిషన్‌పై ఏపీ హైకోర్టులో ఈరోజు(సోమవారం) విచారణ జరిగింది. ఈ కేసుని ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానం విచారణ చేసే అధికారం లేదంటూ.. ఎమ్మెల్యే ఎంపీ ప్రజాప్రతినిధుల కోర్టుకు ఈ కేసును బదిలీ చేయాలంటూ వేసిన మరో పిటిషన్‌పై కూడా విచారణ జరిగింది. ఈ రెండు పిటిషన్లపై హైకోర్టు విచారణ చేపట్టింది. ఆళ్ల రామకృష్ణారెడ్డి తరపున న్యాయవాది జడ శ్రవణ్ కుమార్ వాదనలు వినిపించారు. సీఎం చంద్రబాబు తరపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహిత్ గీ హాజరయ్యారు. ఈ కేసు విచారణలో తమకు ప్రాథమిక అభ్యంతరాలు ఉన్నాయని విచారణ అర్హత మీద వాదనలు వినాలని న్యాయమూర్తిని సీనియర్ న్యాయవాది కోరారు. తమ వాదనలు వినిపించేందుకు అవకాశం ఇవ్వాలని న్యాయస్థానాన్ని ముకుల్ రోహిత్ కోరారు. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహిత్ అభ్యర్థన మేరకు 16వ తేదీన వాదనలు వింటామని హైకోర్టు ప్రకటించింది. ఇన్నర్ రింగ్ రోడ్డుకు సంబంధించిన అన్ని కేసులను16వ తేదీన మధ్యాహ్నం మూడు గంటలకు విచారిస్తామని హైకోర్టు స్పష్టం చేసింది.




# రైతు భూమిని కాజేస్తారా.. బుగ్గనపై సీఎం చంద్రబాబు ధ్వజం

నంద్యాల, మార్చి 9(శ్రీచక్ర) : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈరోజు (సోమవారం) డోన్ నియోజకవర్గంలోని కొత్తబురుజులో పర్యటించారు. రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హార్టికల్చర్ పంటల ఉత్పత్తుల స్టాళ్లను పరిశీలించారు. ఈ క్రమంలో మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తన భూమిని ఆక్రమించారని సీఎం చంద్రబాబుకు ఓ రైతు ఫిర్యాదు చేశారు. విచారించి సమస్య పరిష్కరించాలని ఆర్డీవోను సీఎం ఆదేశించారు. భూ ఆక్రమణ వాస్తవమని తేలితే ఆక్రమణ దారులపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఓ రైతు భూమిని బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి తన అనుచరుల పేరుతో మార్చడం దుర్మార్గమని ధ్వజమెత్తారు. ఏపీలో మొత్తం 3.40 లక్షల ఎకరాలు ఉందని ప్రస్తావించారు. అందులో 1.95లక్షల ఎకరాలు 22ఏ కింద పెట్టారని సీఎం చంద్రబాబు తెలిపారు. జగన్ హయాంలో ల్యాండ్ టైటిల్ యాక్ట్ కింద లక్షల ఎకరాల భూములను అధికారుల ప్రమేయం లేకుండానే ఇష్టారాజ్యంగా



తారుమారు చేశారని ఆరోపించారు. ఎన్నికల ముందు పాణ్యంలో పాస్ బుక్‌ను చించేసి ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దు చేస్తానని తాను హామీ ఇచ్చానని గుర్తుచేశారు. తాము అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దు చేశానని తెలిపారు. గతంలో తాను రెవెన్యూ మంత్రిగా పని చేశానని.. రెవెన్యూ సమస్యలు, చట్టాలపై పూర్తిగా అవగాహన ఉందని స్పష్టం చేశారు. భూములు ట్యాంపరింగ్ జరగకుండా డిజిటల్ పాస్ బుక్‌లు ఇస్తున్నామని వెల్లడించారు. పట్టాదారు పాస్ పుస్తకాల ప్రింటింగ్‌కు అయ్యే ఖర్చు మొత్తం తమ ప్రభుత్వమే భరిస్తుందని స్పష్టం చేశారు. నూటికి నూరు శాతం డిసెంబర్ నాటికి భూ సమస్యలు పరిష్కారిస్తామని మాటిచ్చారు. అనుభవంలో ఉన్న రైతులకు నెలలోపు పట్టాదారు పాస్ పుస్తకాలను ఇస్తామని చెప్పుకొచ్చారు.

# మద్యం కేసులో ఇడి దూకుడు

## నిందితులకు నోటీసులు జారీ

అమరావతి,మార్చి9((శ్రీచక్ర) ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీ దూకుడు పెంచింది. మద్యం కుంభకోణంలో నిందితులుగా ఉన్న ధనుంజయరెడ్డి, వెంకటేష్ నాయుడు, చాణక్యలకు ఈడీ నోటీసులు జారీ చేసింది. బ్యాంక్ స్టేట్‌మెంట్లు, పాన్ కార్డులు, కుటుంబ సభ్యుల ఆస్తుల వివరాలతో పాటు సంబంధిత డాక్యుమెంట్లను తీసుకురావాలని నోటీసుల్లో స్పష్టంగా పేర్కొంది. విచారణకు హాజరుకావాలని ఈడీ ఆదేశించింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన ఈ మద్యం స్కామ్‌లో వేల కోట్ల రూపాయల కమీషన్లు, మనీలాండరింగ్ జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇటీవలే రూ.441 కోట్లకు పైగా ఆస్తులను ఈడీ అటాచ్ చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో సీఐడీ సిట్ ఇచ్చిన రిపోర్టుల ఆధారంగా కీలక నిందితులకు సంబంధించిన ఆస్తులను భారీ ఎత్తున జప్తు చేసింది. ప్రధాన నిందితులుగా ఉన్న రాజ్ కసిరెడ్డి, చాణక్య, వాసుదేవరెడ్డికి చెందిన రూ.441 కోట్ల ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది.



# సంపాదకీయం

## ఉచితాల వరదలో విజయ్...

తమిళనాడు రాజకీయాల్లో దళపతి విజయ్ తన తమిళగ వెట్రి కళగం పార్టీ ద్వారా ప్రకటిస్తున్న ఉచితాల వరద ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా పెను చర్చకు దారితీస్తోంది. ముఖ్యంగా ముఖ్యమంత్రి స్టాలిన్ అమలు చేస్తున్న పథకాలకు రెట్టింపు ప్రయోజనాలు కల్పిస్తామన్న ఆయన హామీలు అటు ఆకర్షణీయంగా కనిపిస్తున్నా, ఇటు విమర్శలకు పదును పెడుతున్నాయి. విజయ్ అనుసరిస్తున్న ఈ వ్యూహం రెండు వైపులా పదునున్న కత్తి లాంటిది. ఒకవైపు ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నా, మరోవైపు ఆయన రాజకీయ పరిణతిని ఇది ప్రశ్నార్థకం చేస్తోంది.కనీసం వార్డు మెంబర్‌గా కూడా అనుభవం లేని విజయ్, నేరుగా ముఖ్యమంత్రి పీఠంపై కన్నేసి ఇలాంటి భారీ హామీలు ఇవ్వడంపై మేధావి వర్గాల్లో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. పరిపాలనా అనుభవం సున్నా అయిన వ్యక్తి, రాష్ట్ర ఖజానాపై పడే వేల కోట్ల భారాన్ని ఎలా మేనేజ్ చేస్తారనేది ప్రధాన ప్రశ్న. స్టాలిన్ ప్రభుత్వం ఇప్పటికే అప్పుల ఊబిలో ఉన్న రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దేందుకు కష్టపడుతుంటే, విజయ్ అంతకు రెట్టింపు ఇస్తాననడం అసాధ్యమైన హామీ గా ప్రజలు భావించే ప్రమాదం ఉంది. ఇది ఆయనను ఒక 'సీరియస్ పొలిటీషియన్ గా కాకుండా, కేవలం ఓట్ల కోసం ఆశ చూపే సినిమా గ్లామర్ నేతగా ముద్ర వేసే అవకాశం ఉంది.విజయ్ పార్టీపై యువతలో ఉన్న ప్రధాన ఆశ మార్పు . దశాబ్దాలుగా ద్రవిడ పార్టీల మధ్య నలిగిపోతున్న తమిళనాట ఒక కొత్త రాజకీయ సంస్కృతి వస్తుందని ఆశించిన వారికి, ఈ ఉచితాల ప్రకటనలు తీవ్ర నిరాశను కలిగిస్తున్నాయి. ఇతర రాజకీయ నాయకులలాగే విజయ్ కూడా ఉచితాలనే నమ్ముకోవడం వల్ల, ఆయన ప్రత్యేకత ఏముందనే ప్రశ్న తలెత్తుతోంది. మార్పు కోరుకునే ఓటర్లు కేవలం డబ్బు లేదా వస్తువుల కోసం ఓటు వేయరు. వారు వ్యవస్థాగత మార్పును కోరుకుంటారు. ఈ క్రమంలో విజయ్ తనకున్న యూత్ ఐకాన్ ఇమేజ్‌ను కోల్పోయి, పాతతరం రాజకీయాలనే పునరావృతం చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.అధికారమే పరమావధిగా ఆయన దేనికైనా తెగిస్తున్నారనే సంకేతాలు వెళ్తున్నాయి. కేవలం గెలవడమే లక్ష్యంగా ఇలాంటి హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చాక నిధులు లేవు అనే సాకుతో చేతులెత్తేస్తారేమో అన్న భయం సామాన్యుల్లో కలగడం సహజం. డీఎంకే, ఏఐఏడీఎంకే వంటి బలమైన క్యాడర్ ఉన్న పార్టీలను ఢీకొట్టాలంటే ఈ మాత్రం షో ఉండాలని విజయ్ వర్గం వాదిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ప్రజలు ఆయన మాటల్లోని నిజాయితీని ఎంతవరకు నమ్ముతారన్నదే ఇక్కడ అసలు పాయింట్. తమిళ రాజకీయాల్లో ఉచితాలు అనేవి గెలుపు గుర్రాలుగా మారిన చరిత్ర ఉంది. అందుకే ఏ చిన్న అవకాశాన్ని వదిలిపెట్టకూడదనే పట్టుదలతో ఆయన పథకాల వరద పారిస్తున్నారు. అయితే, సినిమా స్క్రిప్ట్ లాగా హామీలు ఇవ్వడం సులభం కానీ, బడ్జెట్ అంకెలను సరితూచడం కష్టమనే నిజాన్ని ఆయన త్వరలోనే గ్రహించాల్సి ఉంటుంది.తమిళనాడు రాజకీయాల్లో అధికారంలో వాటా ఇస్తామంటూ సరికొత్త ప్రకటనతో సంచలనం సృష్టించిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్ ప్రస్తుతం క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. డీఎంకే వంటి బలమైన పార్టీని ఎదుర్కోవడానికి ఇతర పార్టీలతో కూటమి కట్టాలని ఆయన చేసిన ప్రయత్నాలు ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. తన మొదటి బహిరంగ సభలోనే మిత్రపక్షాలకు రెడ్ కార్పెట్ పరిచిన విజయ్ ఆఫర్‌పై తొలత కాంగ్రెస్, వీసీకే వంటి పార్టీలు ఆసక్తి చూపినప్పటికీ అవేవీ డీఎంకే కూటమిని వీడలేదు.ముఖ్యమంత్రిస్టాలిన్ వ్యూహాత్మకంగా వ్యవహరించి తన మిత్రపక్షాలకు సీట్ల సర్దుబాటులో కొంత వెసులుబాటు కల్పించి వారు బయటకు వెళ్లకుండా కట్టడి చేయడంలో విజయం సాధించారు. దీంతో ప్రస్తుతం విజయ్ రాజకీయ క్షేత్రంలో ఒంటరి పోరాటం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాష్ట్రంలోని ప్రధాన పార్టీలన్నీ డీఎంకే లేదా అన్నాడీఎంకే కూటముల్లో స్థిరపడటంతో టీవీకే భవిష్యత్తుపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కేవలం పన్రుట్టి రామచంద్రన్ వంటి కొద్దిమంది మద్దతు తప్ప విజయ్‌కు బలమైన రాజకీయ అండ లభించలేదు. యువత , తొలిసారి ఓటు వేసే వారిపైనే ఆయన కొండంత ఆశలు పెట్టుకున్నారు. మరోవైపు విజయ్ వ్యక్తిగత జీవితం చుట్టూ ముసురుతున్న వివాదాలు కూడా ఆయన రాజకీయ ప్రతిష్టను దెబ్బతీసేలా కనిపిస్తున్నాయి. ఆయన భార్య సంగీత విడాకుల పిటిషన్ దాఖలు చేయడం ,పేర్కొన్న అంశాలను ప్రత్యర్థి పార్టీలు అస్త్రాలుగామలుచుకుంటున్నాయి.ఎన్నికల సమయంలో ఈ వ్యక్తిగత ఆరోపణలు ఓటర్లపై ఎలాంటి ప్రభావం చూపుతాయో అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది

## తిన్నెలపూడి లో రాజ ముద్రతో ముద్రించిన పట్టాదారు పాస్ బుక్ ల పంపిణీ..,గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ను ఘనంగా ఆహ్వానం పలికిన గండవరం.సుష్మా రెడ్డి...,



కోట: మార్చి 9 (శ్రీ చక్ర):రాజ ముద్రతో ముద్రించిన పట్టాదార్ పాస్ బుక్ ల పంపిణీ కార్యక్రమం ప్రభుత్వ టీడీపీ పార్టీ లక్ష్యమని గూడూరు నియోజవర్గ శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం కోట మండలంలోని తిన్నెలపూడి పంచాయతీలో టిడిపి మహిళా నాయకురాలు గండవరం.సుష్మా రెడ్డి ఆధ్వర్యంలో రెండో విడత పాస్ బుక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గూడూరు శాసనసభ్యులు పాశం.సునీల్ కుమార్ హాజరయ్యారు. గూడూరు శాసనసభ్యులకు టిడిపి సీనియర్ నాయకురాలు గండవరం.సుష్మా రెడ్డి ఆధ్వర్యంలో భారీ గజ పూలవమాల,తప్పెట్ల తాళాలు,బాణాసంచాలతో ఘనంగా ఆహ్వానం పలికారు. అనంతరం రెండవ విడతలో మంజూరు అయినా పాస్ బుక్ లను తిన్నెలపూడి గ్రామం నందు అధికారులు,నాయకులుతో కలసి రైతులకు పంపిణీ చేశారు. గూడూరు నియోజకవర్గంలో 7400 పాసుబుక్ లను అందించామని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలు అందించిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని కొనియాడారు. ఆధునిక సాంకేతికత ఉపయోగించి పాస్ బుక్స్ క్యూఆర్ కోడ్ ముద్రణ రైతన్న భూమికి చట్టబద్ధమైన రక్షణ కల్పించడం జరిగిందన్నారు. గూడూరు 1885,చిల్లకూరు 1779,కోట 885,వాకాడు 310,చిట్టమూరు 2579,తిన్నెలపూడి 242 మంది రైతులకు పట్టాదార్ పాస్ బుక్ లను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోట తాహాసిల్దార్ కటారి.జయ జయ రావు,టిడిపి పార్టీ మండల అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి, నల్లపురెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ మైనార్టీ నాయకులు షేక్.జలీల్ అహ్మద్, మద్దాలి సర్వోత్తమ రెడ్డి,నెల్లూరు మోహన్ రెడ్డి,కోకర్ల మధు యాదవ్,మారం రెడ్డి శ్రీధర్ రెడ్డి, బందిల రఘురాం,పల్లెమల్లు. వెంకటకృష్ణారెడ్డి,ఏఎంసీ చైర్మన్ దారా.ప్రమీల,దారా సురేష్, షంశుద్దీన్,మురిణి.శ్రీనివాసులు,నువోసిని,వరాల బాలాజీ,జరుగుమల్లి. కోటేశ్వరరావు,ఎస్ ఐ పవన్ కుమార్,ఆర్ ఐ ప్రసాద్,వీఆర్వో ఏడుకొండలు,మాధవయ్య, వెలుగు ఏపీఎం అనీలా, రాధాకృష్ణారెడ్డి,సీనియర్ అసిస్టెంట్ శివకుమార్,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## తండ్రికి తగ్గ తనయురాలు గండవరం.సుష్మా రెడ్డి :ఎమ్మెల్యే పాశం.సునీల్ కుమార్ వెల్లడి



కోట :మార్చి 9 (శ్రీ చక్ర):తండ్రి బాటలో పయనిస్తూ తండ్రికి తగ్గ తనయురాలు గా పేరు నిలబెట్టుకున్న టీడీపీ మహిళా నాయకురాలు సుష్మమ్మ అని గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం తిన్నెలపూడి గ్రామంలో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ఆనాడు గండవరం.రవీంద్రా రెడ్డి ప్రజలకు చేసిన మంచి,గ్రామానికి చేసిన అభివృద్ధి నేడు గండవరం రవీంద్ర రెడ్డి కుమార్తె గండవరం సుష్మా రెడ్డికి పేరు,ప్రఖ్యాతలు తెచ్చిపెట్టాయని ఎమ్మెల్యే సునీల్ కుమార్ బహిరంగంగాను వెల్లడించారు. అదేవిధంగా సుష్మా రెడ్డి నాయకత్వంలో తిన్నెలపూడి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. పంచాయతీ ప్రజల సమస్యలుపై గండవరం సుష్మా రెడ్డి అధికారులు దృష్టికి తీసుకుని వస్తే తక్షణమే స్పందించి న్యాయం చేసేవిధంగా చూడాలని అధికారులుకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. సుష్మమ్మ మహిళా నాయుకురాలుగా ఉంటూ ధైర్య సాహసాలుతో టీడీపీ పార్టీ అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తూ ముందుకుపోవడం సంతోషకరంగా ఉందని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ తెలియజేశారు.

## గ్రామీణ ప్రజల ఆరోగ్యానికి మంత్రి సుభాష్ భరోసా

**ప్రజల చెంతకు ఆరోగ్య సేవలకు శ్రీకారం రూ. 2 కోట్లతో గ్రామీణ సంచార వైద్యశాల, 3 కంటైనర్ హెల్త్ క్లినిక్ లు ప్రారంభం నెరవేరిన మంత్రి సుభాష్ ఆశయం.మంత్రి సంకల్పానికి కియా సంస్థ చేయూత**








కాజులూరు, మార్చి 9(శ్రీచక్ర) రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రజల ఆరోగ్య భద్రతకు మరో కీలక అడుగు పడింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని రామచంద్రపురం నియోజకవర్గ పరిధిలో ద్రాక్షారామం, కె గంగవరం, కాజులూరు మండలాల్లో ఏర్పాటు చేసిన మూడు కంటైనర్ హాస్పిటల్ క్లినిక్‌లు, ఒక గ్రామీణ సంచార వైద్యశాల సేవలను మంత్రి సుభాష్, కియా మోటార్స్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ టీ హూ ఇన్ కిమ్, సీనియర్ లీగల్ అడ్వైజర్ జింగో యాన్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ రామచంద్రపురం నియోజకవర్గ ప్రజల ఆరోగ్య రక్షణ కోసం తాను కలగన్న స్వప్నం నేడు కార్యరూపం దాల్చడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు ఇంటి వద్దకే వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ కంటైనర్ హెల్త్ క్లినిక్‌లు, సంచార వైద్యశాలలను ఏర్పాటు చేశామని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్నవారు కేవలం ఒక మిస్డ్ కాల్ ఇస్తే ఎలక్ట్రికల్ ఆటో వారి ఇంటి వద్దకు వెళ్లి రోగులను ఆసుపత్రికి తీసుకువస్తుందని, అక్కడ వైద్యుల పరీక్షలు, మందులు, రక్త పరీక్షలు తక్షణమే పూర్తి చేస్తామని మంత్రి వివరించారు. అధునాతన టెక్నాలజీ అయిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ స్టెతస్కోప్ సహాయంతో గుండె సంబంధిత వ్యాధులను తక్షణమే గుర్తించే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ పరీక్షల వివరాలు మొబైల్ యాప్ ద్వారా ముంబై, హైదరాబాద్ నగరాల్లో ఉన్న గుండె నిపుణుల వైద్యులకు వెంటనే చేరి, వారు పరిశీలించి సకాలంలో చికిత్స సూచనలు అందిస్తారని చెప్పారు. కేవలం నామమాత్రపు చార్జీలతో ఈ కంటైనర్ హెల్త్ క్లినిక్‌లు పనిచేస్తాయని మంత్రి తెలిపారు. ఈ సేవల కోసం కియా మోటార్ సంస్థ తమ సి ఎస్ ఆర్ నిధుల ద్వారా రెండు కోట్లు కేటాయించినందుకు సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి కంటైనర్ హెల్త్ క్లినిక్‌లో డాక్టర్‌తో పాటు వైద్య సిబ్బంది ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సేవలు అందిస్తారని చెప్పారు. గత 19 నెలల్లో తన నియోజకవర్గంలో సుమారు 450 మంది గుండెపోటుతో మరణించారని, అలాంటి మరణాలను నివారించడమే లక్ష్యంగా ఈ కంటైనర్ హెల్త్ క్లినిక్‌లను ప్రారంభించామని మంత్రి పేర్కొన్నారు. సంచార వైద్యశాల నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో తిరుగుతూ ప్రజలకు వైద్య సేవలు అందిస్తుందని తెలిపారు. మరో ఐదు కోట్ల ఓఎన్జిసి సిఎస్ఆర్ నిధులు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ సహకారంతో అన్ని రకాల శస్త్ర చికిత్సలు జరిగేలా కార్పొరేట్ స్థాయి ఆసుపత్రి నిర్మానానికి కృషి జరుగుతుందన్నారు. దీనికి దాతలు కూడా స్థలం ఇచ్చేందుకు ముందుకు వచ్చారన్నారు. త్వరలోనే ఈ ప్రక్రియను కూడా వేగవంతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, అనకాపల్లి బిజెపి ఇంచార్జ్ కర్రి చిట్టిబాబు, పప్పుల మసేను వెంకన్న (రేవు శ్రీను), కాజులూరు ఎంపీడీవో రాంబాబు, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్లాకోమావారోత్సవాలు పోస్టర్ ను విడుదల చేసిన కలెక్టర్

తిరుపతి,మార్చి 9(శ్రీచక్ర): తిరుపతి జిల్లాలో నిర్వహిస్తున్న గ్లాకోమా వారోత్సవాల సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ పోస్టర్‌ను విడుదల చేశారు. జాతీయ ఆరోగ్య మిషన్ ఆధ్వర్యంలో మార్చి 8 నుండి మార్చి 14 వరకు గ్లాకోమా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్లాకోమా అనే కంటి వ్యాధి గురించి ప్రజల్లో అవగాహన కల్పించడం ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. 40 సంవత్సరాలు పైబడిన వారు తప్పనిసరిగా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కంటి నొప్పి, తలనొప్పి, మసక చూపు వంటి లక్షణాలు కనిపించినప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలలో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## హెచ్ పి వి వ్యాక్సిన్ బ్యానర్ ఆవిష్కరణ

తిరుపతి,మార్చి 9(శ్రీచక్ర): జిల్లా కలెక్టర్ కార్యాలయము నందు కలెక్టర్ అండ్ జిల్లా మెజిస్ట్రేట్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో హెచ్ పివి టీకా బ్యానర్ను ఆవిష్కరించటం జరిగినది. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ తిరుపతి వారి పరిధిలో 14 సంవత్సరముల బాలికలకు గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణకు హెచ్ పి వి టీకాను అందించనున్నారు. కార్యక్రమంలో డాక్టర్ వి బాలకృష్ణ నాయక్ జిల్లా వైద్యఆరోగ్యశాఖఅధికారి,డాక్టర్ శాంత కుమారి,జిల్లా ఇమినైజేషన్ అధికారి, డాక్టర్ మధు, జి మంజుల,డి పి హెచ్ ఎన్ఓ,ఎంశివరాజు,ఎన్‌లలిత,దేవానందంతదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



కోట :మార్చి 9 (శ్రీ చక్ర): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని సోమవారం కోట మండల మహిళా ఉపాధ్యాయులందరూ మండల ఆఫీసు నందు ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 1 జి.శిరీష ను మహిళా ఉపాధ్యాయులం దరూ ఘనంగా పూలమాలలు,శాలువాతో నత్కరించడం జరిగింది. వీరితోపాటు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులైన జడ్పీహెచ్ఎస్ కోట భారతి. జడ్పీహెచ్ఎస్ గోవిందపల్లి ప్రవీణ,జడ్పీహెచ్ఎస్ చెందోడు సుజాతలనుకూడ సన్మానించడంజరిగింది. ఈకార్యక్రమంలో భాగంగా ఆటలు, పోటీలు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఇంచార్జ్ఎంపీడీవో శివకుమార్ ఎంఈఓ 2 మస్తానయ్య లు చేతుల మీదుగా బహుమతులు అందజేయడం చేయడం జరిగింది.

## సిసి రోడ్లు కు భూమి పూజ చేసిన కొకర్ల మధు యాదవ్



కోట :మార్చి 9 (శ్రీ చక్ర):కోట మండలం వెంకన్నపాలెం హరిజన వాడ దగ్గర వెంకన్నపాలెం సర్పంచ్ కోకర్ల.మధు యాదవ్,పనబాక వెంకయ్య,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక.కోటేశ్వరరావు ల ఆధ్వర్యంలో 10 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డు కు భూమి పూజ చేశారు. గూడూరు నియోజకవర్గం శాసనసభ్యులు పాశిం సునీల్ కుమార్ సహకారంతో కోకర్ల.మధు యాదవ్ కృషితో సిమెంట్ రోడ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. గత ఎన్నో ఏళ్లుగా రోడ్డు లేక అవస్థలు పడుతున్నామని ఇప్పుడు రోడ్డు వేయడంతో వెంకన్నపాలెం హరిజనవాడ సభ్యులు స్థానిక ప్రజలు శాసనసభ్యులు పాశిం. సునీల్ కుమార్ కు వెంకన్నపాలెం సర్పంచ్ కోకర్ల మధు యాదవ్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కొకర్ల మధు యాదవ్ మాట్లాడుతూ వెంకన్నపాలెం పంచాయితీ కోసం దేనికైనా సిద్ధం,ప్రజలు కోసం పనిచేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం,త్వరలో మిగతా రోడ్ల కూడా నిర్మాణం పూర్తి చేస్తాం, వెంకన్నపాలెం పంచాయతీ అభివృద్ధి లక్ష్యంగా ప్రజల శ్రేయస్సు ధ్యేయంగా పనిచేస్తామని ప్రజలు నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని గ్రామ అభివృద్ధి మా లక్ష్యంమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కడివేటి నవీన్,బత్తల. వెంకటేశ్వర్లు,గ్రామస్థులు పాల్గొన్నారు.

శ్రీచక్ర
SREECHAKRA TELUGU DAILY
మంగళవారం మార్చి 10 2026

# బెంగుళూరులోని డెలాయిట్ సాఫ్ట్ వేర్ కంపెనీలో ఉద్యోగం ఇప్పిస్తానని మోసం

## నా భర్త గుండెపోటుతో మృతి చెందగా ఇన్స్యూరెన్స్ డబ్బులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు
## కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ కు భాదితుల ఫిర్యాదు



కర్నూలు, మార్చి 09 (శ్రీచక్ర): కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంకు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 65 ఫిర్యాదులు వచ్చాయి. బెంగుళూరులోని డెలాయిట్ సాఫ్ట్ వేర్ కంపెనీలో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి పామిడికి చెందిన చింతల సోమశేఖర్ రూ. 1 లక్ష తీసుకొని మోసం చేశాడని ఆదోని పట్టణంకు చెందిన నరేంద్ర కుమార్ ఫిర్యాదు చేశారు. మేమిద్దరం 10 ఏళ్ళుగా దూరంగా ఉన్నాము. నా పేరు మీద గూడూరులో ఉన్న ఒక ప్రవేట్ స్కూల్ ను నా భర్త రమేష్ ఆక్రమించుకోవాలని నా యొక్క సంతకాలను ఫోర్జరీ చేశారని, నా పిల్లలను పట్టించుకోకుండా ఆస్తి, చెక్ బౌన్స్ కేసులతో వేధింపులకు గురి చేస్తున్నారని కర్నూలు కు చెందిన రాధిక ఫిర్యాదు చేశారు. నా కళ్ళు సరిగా కనబడవు. బ్యాక్ లాగ్ పోస్టుల క్రింద కల్లూరు గవర్నమెంట్ హాస్పిటల్ లో ఉద్యోగం వచ్చింది . అక్కడ సూపర్ వైజర్ గా పని చేస్తున్న రఘు బాబు ఆఫీసు ఫైల్స్ లో సంతకాలు చేయాలని చెప్పి , నా కళ్ళు సరిగా కనపడని కారణంగా నన్ను నమ్మించి శ్రీరామ్ ఫైనాన్స్ లోన్ పేపర్ల మీద ష్యూరిటి సంతకాలు చేయించుకున్నారు. రూ. 7 లక్షల లోన్ కట్టక పోవడంతో ఫైనాన్స్ ఆఫీసు నుండి నోటిసులు వస్తున్నాయని ఈ సమస్యకు కారణం అయిన సూపర్ వైజర్ రఘుబాబు, లలితమ్మ, కిరణ్ అనే వ్యక్తుల పై చర్యలు తీసుకోవాలని ఓర్వకల్లు మండలం, నన్నూరు గ్రామానికి చెందిన పబ్బతి నారాయణ ఫిర్యాదు చేశారు.పలు పాఠశాలలు, కళాశాలలో విద్యాంజలి పథకం క్రింద ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి హైదరబాద్ కు చెందిన సుజాత ఠాకుర్ రూ. 40 లక్షల వరకు డబ్బులు తీసుకొని మోసం చేసిందని కర్నూలు. బి.క్యాంపుకు చెందిన అహ్మమ్మద్ ఉన్నీషా ఫిర్యాదు చేశారు.కర్నూలు రాం ప్రియనగర్ లో ఉన్న నా ప్లాట్ ను ఆక్రమించుకున్న వారి పై చర్యలు తీసుకోవాలని కర్నూలు, బుధవార పేటకు చెందిన శ్రీకాంత్ ఫిర్యాదు చేశారు. నా ఆరోగ్య పరిస్థితి సరిగా లేదని, నా పెద్ద కుమారుడు సరిగా పట్టించుకోకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని సి. బెళగల్ మండలం, కంపాడు గ్రామానికి చెందిన యశోదమ్మ ఫిర్యాదు చేశారు. నా భర్త గుండెపోటుతో చనిపోయినాడు. నా భర్త పేరు మీద వచ్చిన ఇన్సూరెన్స్ ( జీవిత భీమా) డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలని ఆస్పరి మండలంకు చెందిన సుగుణమ్మ ఫిర్యాదు చేశారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్, సిఐ శివ శంకర్ పాల్గొన్నారు.

## అర్జీలు రీఓపెన్ కానివ్వొద్దు: నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



కర్నూలు, మార్చి 9(శ్రీచక్ర):ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే అర్జీలు రీఓపెన్ కానియోద్దని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించిన పిజిఆర్‌యస్‌కు 9 అర్జీలు వచ్చాయి. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ పేర్కొన్నారు. మేనేజర్ చిన్నరాముడు, ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్, ఎంఈ మనోహర్ రెడ్డి, ఇంచార్జ్ సిటీ ప్లానర్ వై.వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.


## ప్రజల ఫిర్యాదులను నాణ్యతతో, వేగవంతంగా పరిష్కరించండి:జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్



కర్నూలు, మార్చి 09 (శ్రీచక్ర): ప్రజా ఫిర్యాదులను నాణ్యతతో, వేగవంతంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో “ప్రజా సమస్యల పరిష్కార వేదిక” (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి సమస్యల వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, ప్రతి దరఖాస్తును సమయానుకూలంగా పరిశీలించి పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఓపెన్ చేసి పరిశీలించాల్సి ఉన్నప్పటికీ, ప్రస్తుతం ఇంకా కొన్ని అర్జీలు ఇంకా ఓపెన్ చేయలేదన్నారు.. ఇటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్జీదారులకు అందజేసే ఎండార్స్‌మెంట్లు స్పష్టంగా, పారదర్శకంగా ఉండాలని పేర్కొన్నారు. రీ–ఓపెన్ అయిన అర్జీలపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని, అవి మళ్లీ పెండింగ్‌లో పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు.. కార్యక్రమంలో డి ఆర్ ఓ సి. వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సర్వేయర్లను అణచివేస్తున్న కూటమి ప్రభుత్వం బి ఎస్ పి జిల్లా ఇన్చర్జ్ గాడి అరుణ్ కుమార్

కర్నూలు, మార్చి 9 (శ్రీచక్ర): చంద్రబాబు ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలకు అధికారంలోకి వచ్చిన తర్వాత చేస్తున్న పనులకు పొంతనే లేదని అరుణ్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంపద సృష్టిస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా రాష్ట్రాన్ని అప్పులమయ0 చేస్తున్నారు గాని సంపద సృష్టించే విధంగా అడుగులు వయడం లేదన్నారు. గ్రామ విలేజ్ సర్వేయర్ల కనీస సమస్యలను సైతం పరిష్కరించడానికి కూటమి ప్రభుత్వానికి మనసు రావడంలేదని వారి పదోన్నతులు, కనీస పేస్కేళ్ల నిర్ధారణపై నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని బహుజన్ సమాజ్ పార్టీ హెచ్చరించింది. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థలో ఇతర ఉద్యోగుల మాదిరిగానే సర్వేయర్ల పేరోల్లో మార్పు చేయాలన్నారు. సచివాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ రూ.30 వేల బేసిక్ పే ఉండగా, సర్వేయర్లకు మాత్రం రూ.25,200 మాత్రమే ఉంది. దీన్ని అందరితో సమానంగా పెంచుతామని, ప్రమోషన్ ఛానల్ కల్పిస్తామని చెప్పిన చంద్రబాబు ప్రభుత్వం యధావిధిగా ఆ హామీని తుంగలో తొక్కిం ది. కనీస వేతనం కూడా ఇవ్వకుండా ప్రస్తుతం ఉన్న జీతాన్నే కేవలం పోస్టు పేరు మార్చి ఇచ్చేందుకు ప్రభు త్వం నివేదిక తయారు చేయడం గ్రామ సర్వేయర్లను నమ్మించి మోసం చేయడమే అన్నా రు. 5 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న విలేజ్ సర్వేయర్లకు గ్రేడ్–1 పదోన్నతితో పాటు పే స్కూలును కనీసం రూ.34,580 నిర్ణయించాలనే డిమాండ్ను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. గ్రామ సర్వేయర్ కనీస విద్యార్హత డిప్లమోగా సవరించాలని, రీసర్వేలో క్యూజీఐఎస్, సీఓఆర్ఎస్, ఆటో సీఏడీ వంటి సాంకేతిక నైపు ణ్యాలు ఉన్న గ్రామ సర్వేయర్లను టెక్నికల్ రోల్ కింద గుర్తించి ప్రత్యేక పేస్కేలు అమలు చేయాల న్నారు. 5 సంవత్సరాలుగా పైస్థాయి నుంచి మండల స్థాయి వరకు పదోన్నతులు వస్తున్నాయని, అయితే విలేజ్ సర్వేయర్ పోస్టులకు స్పెషల్ గ్రేడ్ సర్వేయర్స్, గ్రేడు–2 నుంచి గ్రేడు–1 సర్వేయర్ పదోన్న తులు రావడంలేదన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ గ్రామ సర్వేయర్ల న్యాయమైన డిమాండ్లకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని అరుణ్ కుమార్ ఈ సందర్భంగా తెలియజేశారు.



## వలసల నివారణకు చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటు:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి






కర్నూలు, మార్చి 9 (శ్రీచక్ర): వలసల నివారణకు చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. విశాఖపట్నంలోని o1 గ్రాండ్ కన్వెన్షన్ హాల్‌లో సోమవారం నీతి ఆయోగ్ నిర్వహించిన ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్స్ ఒ బ్లాక్స్ ప్రోగ్రామ్ కు సంబంధించి ప్రాంతీయ ఉత్తమ పద్ధతుల సెమినార్ లో జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సెమినార్ లో “గ్రీన్ ఆనియన్ టాప్ లీవ్స్ డీహైడ్రేషన్ యూనిట్” అనే అంశంపై జిల్లా కలెక్టర్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజంటేషన్ ఇస్తూ చిప్పగిరి, మద్దికెర, హోళగుంద వంటి ఆకాంక్షాత్మక మండలాల్లో సాగులో ఎక్కువ భాగం వర్షాధార వ్యవసాయంపై ఆధారపడి ఉందని పేర్కొన్నారు. దీని కారణంగా, చాలా మంది జీవనోపాధి అవకాశాల కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళతారన్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి మరియు గ్రామీణ ఉపాధిని సృష్టిస్తూ వలసలను అరికట్టడానికి, హోళగుంద మండలంలో ఉల్లిపాయ కు సంబంధించి గ్రీన్ టాప్ లీవ్స్ డీహైడ్రేషన్ యూనిట్ చిన్న తరహా పరిశ్రమ స్థాపించబడిందన్నారు. ఈ యూనిట్ వ్యవస్థాపకునికి ఆదాయ ఉత్పత్తిని సులభతరం చేస్తుందన్నారు. వ్యవస్థాపకుని తో పాటు 6 మందికి ప్రత్యక్ష ఉపాధిని, 100 మందికి పైగా రైతులకు పరోక్షంగా ప్రయోజనం చేకూరుస్తుందన్నారు. ఈ యూనిట్ స్థాపన ఖర్చు దాదాపు రూ. 7.4 లక్షలు కాగా యూనిట్ నుండి నెలకు స్థూల రాబడికి సంబంధించి రూ.2,88,750/–, నిర్వహణ ఖర్చు నెలకు 2,10,000/ మరియు నికర లాభం నెలకు రూ.78,750/– ఉంటుందన్నారు. ఈ రకమైన యూనిట్లను జిల్లాల్లో ఏర్పాటు చేయాలని యోచిస్తున్నామని కలెక్టర్ వివరించారు.

## ప్రభుత్వ పాఠశాలలను, అంగన్వాడి కేంద్రాలను ఖచ్చితంగా తనిఖీ చేయాలి

### రెవెన్యూ క్లినిక్ కి సంబంధించి పెండింగ్ లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి:జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్





కర్నూలు, మార్చి 09 (శ్రీచక్ర): ప్రభుత్వ పాఠశాలలను, అంగన్వాడి కేంద్రాలను ఖచ్చితంగా తనిఖీ చేయాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ ఆర్డీఓ, తహసిల్దార్, ఎంపిడిఓ లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్, హౌసింగ్, రెవెన్యూ తదితర అంశాలపై జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ లో భాగంగా ప్రభుత్వ పాఠశాలలను, అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్డీఓ లు, తహసిల్దార్ లు, ఎంపిడిఓ లను ఆదేశించారు. ముఖ్యంగా మిడ్ డే మిల్స్ లో విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యత, రుచి ఏ విధంగా ఉందనే విషయాలను తనిఖీ చేయాలన్నారు. హౌసింగ్ అంశంలో కూడా ప్రజల నుండి సానుకూల స్పందన వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ హౌసింగ్ పిడి ని ఆదేశించారు. హౌసింగ్ కి సంబంధించి ఆప్షన్?3 కింద కాంట్రాక్టర్ లు నిర్మించిన ఇళ్లలో 2 వేల 522 ఇళ్లలో నిర్మాణ లోపాలను గుర్తించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 1521 ఇళ్ల నిర్మాణాల లోపాలను సరిచేయడం జరిగిందని, మిగిలిన 1001 వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఉగాది నాటికి పూర్తి చేయాల్సిన ఇళ్ల నిర్మాణాలలో భాగంగా గత వారంతో పోలిస్తే ఆదోని రూరల్, ఆస్పరి, చిప్పగిరి, దేవనకొండ, హాలహర్వి మరియు కర్నూలు మండలాల్లో ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి పురోగతి లేకపోవడంపై జాయింట్ కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయికి వెళ్లి లబ్ధిదారులను స్వయంగా కలిసి మాట్లాడితేనే ఫలితాలు వస్తాయని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఖీఓ స్థాయిలో ఉన్న ఇళ్ల నిర్మాణాలను ప్రాధాన్యతతో పూర్తి చేయాలన్నారు. రెవెన్యూ క్లినిక్ కి సంబంధించి పరిష్కరించాల్సిన సమస్యలు పెండింగ్ లో ఉన్నాయన్నారు. అందులో ప్రధానంగా వర్గీకరణ మార్పు (క్లాసిఫికేషన్ చేంజ్ ), నిషేధిత జాబితా (ప్రోహిబిటెడ్ లిస్ట్ ) అంశాలు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఇనామ్ భూములకు సంబంధించిన వాటివి కూడా ఇంకా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. మ్యుటేషన్ కి సంబంధించి వచ్చిన అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ తహసిల్దార్ లను ఆదేశించారు. సుమోటో వెరిఫికేషన్ కి సంబంధించి పెండింగ్ లో ఉన్న వాటిని త్వరితగతిన పంపించాలని తహసిల్దార్ లను ఆదేశించారు. ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ తహసిల్దార్ లను ఆదేశించారు. అదే విధంగా క్లెయిమ్స్, డెమోగ్రాఫిక్ కరెక్షన్ కి సంబంధించిన వాటిని త్వరితగతిన డిస్పోస్ చేయాలన్నారు.

## మహిళ ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించిన ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి రాష్ట్ర సమాచార హక్కు చట్టం చైర్మన్ డాక్టర్ సాప పండరి




భైంసా, మార్చి 9 (శ్రీచక్ర): పట్టణ కేంద్రంలోని శ్రీ గౌతమి హై స్కూల్ నందు సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం “ పురస్కరించుకొని, సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ ఆదేశాల మేరకు తెలంగాణా రాష్ట్ర సమాచార హక్కు చట్టం విభాగం చైర్మన్ డా. సాప పండరి ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ సాప పండరి మాట్లాడుతూ 1975 వ సంవత్సరం లో మార్చి 8 ఐక్యరాజ్యసమితి మహిళా దినోత్సవం గా గుర్తించిందని, మహిళలు కూడా ఓటు హక్కు, రాజకీయ, సామాజిక, విద్యా వైద్యంలో తక్కువేమి కారని పురుషులతో సమానంగా ముందుకు దూసుకు వెళ్లాలని మార్చి 8ని మహిళా అంతర్జాతీయ దినోత్సవం గా గుర్తించడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులకు “కబడ్డీ, మ్యూజికల్ చైర్, రన్నింగ్, స్కిప్పింగ్ “ వంటి క్రీడలు నిర్వహించి అందరికీ బహుమతులను అందించడం జరిగింది. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులు ఆనంద భాష్పాలను రాల్చడమే కాకుండా, చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నామని, ఉదయం లేచిన నుండి రాత్రి పడుకునే సమయం వరకు శ్రమించవలసి వస్తుందని, అటువంటిమాకు ఈ రోజు మాకు తీయని జ్ఞాపకాలను అందించారని భావోద్వేగాలకు గురయ్యారు. అనంతరం దేగాం గ్రామ సర్పంచ్ సుష్మారెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా డైరెక్టర్ ఠాకూర్ దత్తు సింగ్, భైంసా మండల ప్రతినిధి గోవిందస్వామి, పాఠశాల ప్రిన్సిపల్ వినాయకరావు, కరస్పాండెంట్ రవీందర్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయ బృందము, పోషకులు,విద్యార్థులు పాల్గొన్నారు.


## విద్యార్థుల అంతర్గత సామర్థ్యాలపై పర్యవేక్షణ

కోట :మార్చి 9 (శ్రీ చక్ర):కోట మండలం మద్దాలి కండ్రిగ పాఠశాలను సోమవారం పల్లిపాడు డైట్ లెక్చరర్,కోట మండల పర్యవేక్షణ అధికారి కే.శ్రీనివాసులు కలిసి సందర్శించి జి ఎల్ ఎఫ్ ఎన్,తరగతి వారిగా అందరి పిల్లల సామర్థ్యాలు క్షుణ్ణంగా పరిశీలించారు.టీచర్ హ్యాండ్ బుక్స్,జి ఎఫ్ ఎల్ ఎన్ డైరీస్ ను,పిల్లల అసెస్మెంట్ బుక్స్ సామర్థ్యాల వర్కబుక్స్ లను కూడా పరిశీలించడం జరిగింది.అదేవిధంగా పిల్లల హాజరు విషయంలో ఉపాధ్యాయుల కృషిని,ప్రక్క గ్రామ విద్యార్థులను పాఠశాలకు తీసుకురావడానికి ఆటో రవాణా ఖర్చులను ఉపాధ్యాయులే భరించి విద్యార్థులను పాఠశాలకు రోజు హాజరు పరచడం అభినందనీయమన్నారు.ఈ జి ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమంలో జాదో పితారా కిట్ ను ఉపయోగించడం గురించి ఉపాధ్యాయులకు అవగాహన కల్పించడం జరిగింది. పాఠశాల మరుగుదొడ్లు, మధ్యాహ్న భోజనం పరిశీలించి సంతృప్తి చెందడం జరిగింది.






## నీటిలో అంతిమ సంస్కారాలు..




సాధారణంగా అంత్యక్రియలు అనగానే మనకు ఖననం చేయడం, దహన సంస్కారాలు నిర్వహించడం మాత్రమే గుర్తుకొస్తాయి. స్కాట్లాండ్ ప్రభుత్వం అంత్యక్రియల విధానంలో చారిత్రాత్మక మార్పు తెస్తూ 'వాటర్ క్రిమేషన్' (నీటి ద్వారా అంతిమ సంస్కారాలు) పద్ధతికి చట్టబద్ధత కల్పించింది. వందేళ్లలో జరిగిన అతిపెద్ద సంస్కరణగా భావిస్తున్న ఈ విధానం ద్వారా పర్యావరణ కాలుష్యాన్ని, ఉద్గారాలను తగ్గించవచ్చని ప్రభుత్వం పేర్కొంది. యునైటెడ్ కింగ్డమ్ ఈ అనుమతినిచ్చిన తొలి దేశంగా స్కాట్లాండ్ నిలిచింది.

## కోనసీమ జ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి బ్యాట్మెంటన్ పోటీలకు ఎంపికైన మాస్టర్స్ ఆర్ బాలు నాయక్




మార్కాపురం మార్చి 9 (శ్రీ చక్ర)మార్కాపురం విజయవాడ లో రాష్ట్ర క్రీడ సాధికార సంస్థ వారి ఆదేశానుసారం. జిల్లా సాధికార సంస్థ డి ఎస్ డి ఓ రాజరాజేశ్వరి దేవివారి ఆధ్వర్యంలో ఈనెల . 8 వ.తేదీన..జిల్లా.స్థాయి .బాడ్మింటన్(మాస్టర్స్) .పోటీలకు. 35-45 సం::ల సింగిల్స్ మరియు డబుల్స్ పోటీలు నిర్వహించారు ఆ పోటీలో గెలుపొందిన వారు .మాస్టర్స్ ఆరు బాలనాయక్ .ఎం శివ. మరియు వి వెంకట రత్నం లు ఈ నెల 14 మరియు 15 వ తేదీలలో .డాక్ట బి ఆర్.ర్అంబేద్కర్ కోనసీమ జిల్లాలో జరిగే రాష్ట స్థాయి పోటీలో పాల్గొన్నన్నారు

## పారిశుద్ధ్య కార్మికుల కు ఘన సన్మానించిన జిల్లా. బిజెపి.మహిళ.నాయకురాలు మద్యాల లక్ష్మి దేవి



మార్కాపురం మార్చి 9 (శ్రీ చక్ర)మార్కాపురం.అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలోని నాలుగో వార్డు నందు జిల్లా బీజేపీ జిల్లా కార్యదర్శి మద్దెల లక్ష్మి దేవి.ఆధ్వర్యంలో స్థానిక మహిళలతో కలిసి వార్డు నందు పనిచేస్తున్నటువంటి పారిశుధ్య కార్మికులను శాలువాతో సన్మానించి అనంతరంవ,పసుపు కుంకుమలతో ఘనంగా సన్మానించిన బిజెపి జిల్లా మహిళ కార్యదర్శి మధ్యాహ్న లక్ష్మిదేవిమాట్లాడుతూ భారతరత్న పేదల పెన్నిధి స్వర్గీయ మదర్ తెరిసా భారతరత్న మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ స్వతంత్ర సమరయోధులు స్వర్గీయ ఝాన్సీ లక్ష్మీబాయి స్వతంత్ర సమరయోధులు శ్రీమతి కస్తూరిబాయి గాంధీ వారి యొక్క కృషి బలమే.మహిళా సాధికారత కోసం ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం,ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ నేతృత్వంలోని ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలను ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చేయుటకు.వారిని.పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుటకు అనేక సంక్షేమ.పథకాలను.ప్రవేశపెట్టిందని తెలిపారు..మహిళల రక్షణ కోసం కూటమి ప్రభుత్వం అనేక రక్షణ చట్టాలను అమలు చేస్తుందని.పేర్కొన్నారు..మహిళాభివృద్దే! ధ్యేయంగా ఈ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మూడవ, నాల్గవ వార్డు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు

# మంత్రి సుభాష్ ను కలిసిన కాజులూరు ప్రెస్ క్లబ్ యూనియన్ సభ్యులు బృందం.యూనియన్ అభివృద్ధికి మంత్రి సుభాష్ సహకారం : సత్యం.





రామచంద్రపురం, మార్చి 9( శ్రీచక్ర)రామచంద్రపురం నియోజకవర్గం కాజులూరు మండలానికి చెందిన పలువురు వర్కింగ్ జర్నలిస్టులు నూతనంగా ఏర్పాటు చేసుకున్న కాజులూరు మండల ప్రెస్ క్లబ్ యూనియన్ బృందం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఆయన తండ్రి సత్యం ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం లను మర్యాదపూర్వకంగా కలిసి తాము నూతనంగా ఏర్పాటు చేసుకున్న యూనియన్ యొక్క సమాచారాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పడిన యూనియన్ సభ్యులు బృందం మంత్రి సుభాష్, ఆయన తండ్రి సత్యం లను శాలువా కప్పి పూలమాలలు వేసి,బోకేలు , స్వీట్స్ అందజేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ , వాసం శెట్టి సత్యం నూతన ప్రెస్ క్లబ్ యూనియన్ సభ్యులని అభినందించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా మంత్రి సుభాస్ సత్యంలు మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ యూనియన్ అభివృద్ధికి తమ ఆశీస్సులు ,ఎల్లవేళలా ఉంటాయని భరోసా ఇచ్చారు.అలాగే యూనియన్ సభ్యులకు కూడా ఐక్యతతో ముందుకెళ్లి మీరు ఏర్పాటు చేసుకున్న యూనియన్ మంచి సంకల్పంతో వృత్తి పరంగా సమాజంలో ప్రజా వ్యతిరేక విధానాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.మంత్రి సుభాష్, సత్యం లను కలిసి వారిలో యూనియన్ అధ్యక్షులు వీరవల్లి గణపతి, ఉపాధ్యక్షులు అనుసూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దడాలు ఏడుకొండలు, ట్రెజరర్ కేసన గంగరాజు, జాయింట్ సెక్రెటరీ తోట శివకృష్ణ, కార్యవర్గ సభ్యులు అత్తిలి వెంకటరమణ, పోతుల సత్య కిషోర్, గౌరవ అధ్యక్షులు దేవు ఉమామహేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# షాదిఖాన /ఉర్దూ ఘర్ నిర్మానామ్ పనులు పూర్తి చేసేది ఎప్పుడు ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ చైర్మన్ డిమాండ్



మార్కాపురం మార్చి 9 ( శ్రీ చ క్ర)మార్కాపురం షాదిఖానా/ఉర్దూ ఘర్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఉమ్మడి ప్రకాశం జిల్లా మైనారిటీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి మార్కాపురం జిల్లా ఇన్చార్జ్ జాయింట్ కలెక్టర్ గారికి వినతి పత్రాలు అందజేశారు.మార్కాపురం పట్టణంలోని నడిబొడ్డున ఉన్నటువంటి షాదిఖాన/ఉర్దూ ఘర్ నిర్మాణం పనులు రెండు దశాబ్దాలు అయినా ఇంతవరకు పూర్తి కాకపోవడం చాలా సిగ్గుచేటు. ప్రభుత్వాలు మారుతున్న ఎన్నికల సమయంలో వాగ్దానాలు అయితే చేస్తున్నారు కానీ వాగ్దానాలను పూర్తి చేయలేకపోవడానికి కారణం ఏమిటి. కూటమి ప్రభుత్వం 2026-27 సంవత్సరానికి రాష్ట్ర బడ్జెట్లో మైనార్టీ సంక్షేమం కోసం 6090 కోట్లు నిధులను ఈసారి ప్రభుత్వం కేటాయించింది. ఈసారైనా ఈ షాదికాన భవన నిర్మాణం పనులు పూర్తి అవుతాయా?మార్కాపురం పట్టణంలో దాదాపు 30 వేల మైనారిటీ ముస్లింలు నివసిస్తున్నారు. వీరిలో అత్యధికులు మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారు తమ రోజువారి జీవనం మెకానిక్ పనులు, చిన్న చిన్న వ్యాపారాలు, మరి కూలీ పనులు చేసుకుని జీవనం గడిపేవారు అత్యధికంగా ఉన్నారు. తమ ఇళ్ల దగ్గర వివాహాలు చేసుకొనుకు తగిన స్థలాలు లేక మరియు ఫంక్షన్ హాల్ లో పెళ్లిళ్లు చేసుకునే అంత ఆర్థిక స్తోమత లేక రెండు దశాబ్దాలుగా మైనార్టీ సోదరులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ షాది ఖాన్ నిర్మాణం కోసం మూడు సార్లు శంకుస్థాపనలు చేసిన ఇంతవరకు నిర్మాణం పనులు పూర్తి కాకపోవడం మైనారిటీల పట్ల ప్రభుత్వాలకు ఎంత చిత్తశుద్ధి ఉందో తెలుస్తుంది. అదేవిధంగా తుమ్మలచెరువు గ్రామం తర్లుపాడు మండలం లోని షాదిఖానా నిర్మాణానికి సంబంధించి దాదాపు దశాబ్ద కాలం అవుతున్న ఇంతవరకు పూర్తి కాలేదు ప్రస్తుతానికి చెత్తాచెదారులకు డస్ట్ బిన్ లాగా మారి ఉంది ఈ గ్రామం లో దాదాపు 800 మంది మైనార్టీ ముస్లిం సోదరులు ఉంటున్నారు వీరు తమ రోజువారి జీవన ఉపాధి కూలీ పనులు చేసుకుంటూ జీవనం గడుపుతున్నారు తర్లుపాడు మండలం అత్యధిక మైనారిటీ సోదరులు ఉన్నటువంటి గ్రామం ఇది. జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు డాక్టర్ షేక్ మహబూబ్ వలి గారు మాట్లాడుతూ ప్రభుత్వం ఈ షాది ఖానా నిర్మాణం పనులు పూర్తి చేయకపోతే తమ పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ సైదా గారికి, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి గారికి మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మరియు జాతీయస్థాయి నాయకులకు పిలిపించి మార్కాపురం పట్టణంలో ఉన్న షాది ఖానా నిర్మాణం దగ్గర శాంతియుత ధర్నాకు కూర్చుంటామని మీడియా ద్వారా ప్రభుత్వానికి హెచ్చరించారు. లేనియెడల 2029 సాధారణ ఎన్నికల్లో మైనారిటీ ప్రజలు ప్రభుత్వానికి బుద్ధి చెప్తారని ఈ సందర్భంగా తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ ఖాసిం,షేక్ అబ్దుల్లా మరియు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# శ్రీవారి లడ్డూ ప్రసాదాల తయారీకి నెయ్యి నిల్వలకు కొరత లేదు

## అసత్య ప్రచారాలను నమ్మవద్దు భక్తులకు టిటిడి విజ్ఞప్తి

తిరుమల, మర్చి 09శ్రీవారి లడ్డూ ప్రసాదాల తయారీకి అవసరమైన ఆవు నెయ్యి నిల్వలు టిటిడి వద్ద సమృద్ధిగా ఉన్నాయని టిటిడి స్పష్టం చేసింది. ఇటీవల కొందరు వ్యక్తులు సామాజిక మాధ్యమాల్లో టిటిడి వద్ద నెయ్యి నిల్వలు లేవని, లడ్డూ ప్రసాదాల తయారీలో అంతరాయం ఏర్పడుతోందని అసత్య ప్రచారం చేయడం సరికాదని తెలియజేస్తున్నాం .శ్రీవారి లడ్డూ ప్రసాదాల తయారీకి అవసరమైన ఆవు నెయ్యి సరఫరా మూడంచెల కొనుగోలు విధానం ద్వారా జరుగుతోంది. ఒకే సంస్థపై ఆధారపడకుండా మూడు వేర్వేరు సంస్థల ద్వారా నెయ్యి సరఫరా జరుగుతున్నందున ఎలాంటి అనుకోని పరిస్థితులు తలెత్తినా సరఫరాలో అంతరాయం కలగకుండా టిటిడి ముందస్తు చర్యలు తీసుకుంటోంది.ఈ క్రమంలో ఇందాపూర్ డైరీ నుండి తిరుమలకు వస్తున్న నెయ్యి ట్యాంకర్ ఇటీవల కడప జిల్లా కొండాపూర్ సమీపంలో ప్రమాదానికి గురైన విషయం నిజమే. అయితే ఒక సంస్థకు చెందిన ట్యాంకర్



ప్రమాదానికి గురైనంత మాత్రాన నెయ్యి సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగలేదని టిటిడి స్పష్టం చేసింది. మిగిలిన రెండు సంస్థల నుండి నెయ్యి సరఫరా యథావిధిగా కొనసాగుతోంది.ప్రస్తుతం భక్తులకు పంపిణీ చేయడానికి సుమారు 7 లక్షల లడ్డూ ప్రసాదాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపింది. అందువల్ల లడ్డూ ప్రసాదాల తయారీ మరియు పంపిణీ ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగుతోందని వెల్లడించింది.అదేవిధంగా వేసవి కాలంలో తిరుమలలో భక్తుల రద్దీ పెరిగే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు టిటిడి పేర్కొంది. లడ్డూ తయారీకి సంబంధించిన పోటు విభాగంలో యంత్రాల నిర్వహణ, కన్వేయర్ బెల్ట్లు వంటి పరికరాల మరమ్మత్తులు సంబంధిత సంస్థల ద్వారా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నట్లు తెలిపింది.వాస్తవాలు ఇలా ఉండగా టిటిడి వద్ద నెయ్యి నిల్వలు లేవని, శ్రీవారి కైంకర్యాలకు మరియు లడ్డూ ప్రసాదాల తయారీకి ఆటంకం కలుగుతోందని అసత్య ప్రచారం చేయడం బాధాకరం. ఇటువంటి తప్పుదోవ పట్టించే ప్రచారాలు భక్తుల మనోభావాలను దెబ్బతీసే అవకాశం ఉన్నందున ప్రజలు, భక్తులు వాటిని నమ్మవద్దని విజ్ఞప్తి చేస్తోంది.శ్రీవారి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా లడ్డూ ప్రసాదాల తయారీ మరియు పంపిణీ పూర్తిస్థాయిలో కొనసాగుతోందని టిటిడి మరోసారి స్పష్టం చేసింది.

## అపోలో నాలెడ్జ్ సిటీలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

చిత్తూరు, మార్చి 9:అపోలో నాలెడ్జ్ సిటీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మహిళల శక్తి, ధైర్యం, సమాజ అభివృద్ధిలో వారి పాత్రను గుర్తు చేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిత్తూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (చూడా) చైర్పర్సన్ కటారి హేమలత, అపోలో యూనివర్సిటీ వైస్ చాన్సలర్ సతీమణి, మాజీ ఓబీజీ ప్రొఫెసర్ డాక్టర్ పార్వతి భట్ హాజరయ్యారు. వారు దీప ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా చూడా చైర్పర్సన్ కటారి హేమలత మాట్లాడుతూ మహిళలు ఎదురయ్యే సవాళ్లను అవకాశాలుగా మార్చుకుని ముందుకు సాగాలని అన్నారు. నర్సులు సమాజానికి విశేష సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. తల్లి విద్యావంతురాలైతే కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. మహిళా విద్య కోసం కృషి చేసిన సావిత్రిబాయి పూలే, అంతరిక్షంలో అడుగుపెట్టిన కల్పనా చావ్లా, స్వాతంత్ర్య సమరయోధురాలు దుర్గాబాయి దేశ్ముఖ్, క్రీడాకారిణి పి.వి.సింధు వంటి మహిళల విజయాలను ఉదాహరణగా వివరించారు. డాక్టర్ ప్రతాప్ సి రెడ్డి స్ఫూర్తితో వారి కుమార్తెలు ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు. మాజీ ఓబీజీ ప్రొఫెసర్ డాక్టర్ పార్వతి భట్ మాట్లాడుతూ తాను గత 40 సంవత్సరాలుగా మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొంటున్నానని, అగస్టిన్, అసోసియేట్ డీన్ డాక్టర్ రమ్య రామకృష్ణన్, నర్సింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి. జయంతి, ఎడబ్ల్యూఈసి కన్వీనర్ డాక్టర్ ఎస్. హసీనా, కో-కన్వీనర్ డాక్టర్ శాని ఎస్.ఎస్., ఐసీసీ చైర్పర్సన్ డాక్టర్ జి.బి. హిమబిందు, ఏఐఎంఎస్ఆర్ స్టూడెంట్స్ అఫైర్స్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శ్రావణ దీప్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఏ. గాయత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా క్యాంపస్లో మహిళల గౌరవాన్ని పెంపొందించేందుకు డిగ్నిటీ ఛాంపియన్స్, క్యాంపస్ అంబాసిడర్లను ప్రకటించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, మ్యూజిక్ బ్యాండ్ ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## శిరిగిరి.వారి.వివాహ.మహోత్సవంలో పాల్గొన్న మాజి ఎమ్మెల్యే అన్నా



మార్కాపురం మార్చి 9 (శ్రీ చక్ర)మార్కాపురం పట్టణంలోని శ్రీ శ్రీనివాస కళ్యాణమండపం నందు శిరిగిరి రామప్రసాద్,ప్రసన్నా దేవి గార్ల కుమార్తె వివాహ మహోత్సవానికి హాజరుఅయి నూతన వధూవరులు అయిన జ్యోష్ణ,మహేష్ ను ఆశీర్వదించిన గిద్దలూరు.మాజిశాసనసభ్యులు ,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు గమరియు తదితరులు పాల్గొన్నారు..

## కాకినాడలో 11న వైఎస్ఆర్సిపి విస్తృత స్థాయి సమావేశం. ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి మురారి వెంకటేశ్వర్లు.

మార్కాపురం మార్చి 9 (శ్రీ చక్ర)వైయస్సార్సీపి రాష్ట్ర అధ్యక్షుడు మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎస్సి సెల్ నాయకులు టీజేఆర్ సుధాకర్ బాబు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి కనకారావు ఆధ్వర్యంలో ఈనెల 11న కాకినాడలో ఎస్సీ సెల్ రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశం జరగనున్నదని ఆంధ్రప్రదేశ్ వైఎస్ ఆర్ సి.పి, ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మురారి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కార్యదర్శులు సంయుక్త కార్యదర్శి విస్తృతంగా పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.




# కేడర్ లో నిర్లిప్తత

తెలుగుదేశం పార్టీ

తిరుపతి, మార్చి 8, కూటమిలోని ప్రధాన పక్షమైన తెలుగుదేశం పార్టీలో క్రమ శిక్షణ అనేది నేడు కనిపించడం లేదు. గతంలో మాదిరిగా ఆ పార్టీ నేతలు ఉండటం లేదన్నది అందరికీ అర్ధమయింది. పాత నీరు పోయి కొత్త నీరు వచ్చి చేరడంతోనే ఈ పరిస్థితులు ఏర్పడ్డాయని పలువురు సీనియర్ నేతలు సయితం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. టిక్కెట్లను ఖరారు చేసే సమయంలోనే తగిన జాగ్రత్తలు తీసుకుని ఉంటే ఇప్పుడు ఈ ఇబ్బందులు తప్పేవి కదా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఒకటి కాదు..రెండు కాదు.. అనేక నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు ఇటువంటి పరిస్థితుల్లోనే ఉన్నారు. కానీ ఎవరిపైనా చర్యలు లేవు. అలాగే ఎవరిని పిలిచి గట్టిగా మందలించిన పాపాన పోలేదని పార్టీ కార్యకర్తలే సోషల్ మీడియాలో వ్యాఖ్యానిస్తున్నారు.తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్, గుంటూరు తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే మహ్మద్ నజీర్ అహ్మద్ వంటి వారిపై అనేక ఆరోపణలు వచ్చాయి. వీరంతా కొత్త వారేనని గుర్తు చేస్తున్నారు. కొత్తగా ఎమ్మెల్యేలు టిక్కెట్లను పొంది గెలిచిన వారు మాత్రమే ఇలాంటి ఆరోపణలు ఎదుర్కొంటున్నారని, సీనియర్ నేతలు అందరూ వివాదాలకు దూరంగా ఉంటున్నారని చెబుతున్నారు. అలాంటి వారికి వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ ఇవ్వకపోవచ్చు. కానీ ఈ మూడేళ్లలో పార్టీకి జరిగే డ్యామేజీ సంగతేంటని పలువురు తెలుగుదేశం పార్టీ అభిమానులు సోషల్ మీడియాలో ప్రశ్నిస్తున్నారు.మరొకవైపు పార్టీ క్యాడర్ నుంచి కూడా పలు ప్రశ్నలు సోషల్ మీడియా వేదికగా వినిపిస్తున్నాయి. పార్టీ ని పట్టించుకుంటారా లేదా లోకేశ్, చంద్రబాబు నాయుడు ఇలాంటి వి పదే పదే రీపిట్ అవటానికి కారణం మీరే నంటూ వేలు చూపుతున్నారు. ఈ రెండేళ్లలో చంద్రబాబు, లోకేశ్ లు కష్టపడి ఎన్ని కంపెనీలు ఆంధ్రప్రదేశ్ కు తెచ్చినప్పటికీ, ఉద్యోగాలను కల్పించినప్పటికీ, రోడ్లు ఎంత అభివృద్ధి చేసిన కూడా లోపం ఎక్కడ ఉంది.? కమ్యూనికేషన్ వ్యవస్థ బాగా లేదని వారు నిలదీస్తున్నారు. ఐఏఎస్, ఐపీఎస్ లు ఓట్లు వేయించరు,వాళ్ళ మాటలు విని మోసపోకండి మళ్ళీ మళ్ళీ అంటూ పోస్టులు పెడుతున్నారు. గ్రూప్ రాజకీయాలని కట్టడి చేయాలని, పార్టీ కోసం కొంత సమయం కేటాయించాలని కోరుతున్నారు. అలాగే టీడీపీ సోషల్ మీడియా కూడా పెద్దగా యాక్టివ్ గా లేదని, దానికి గ్లూకోజ్ ఇచ్చే ప్రయత్నం చేయాలని కోరుతున్నారు. సోషల్ మీడియా వారియర్స్ తో ఒక ఫొటో దిగేతే వారు యాక్టివ్ అవుతారని లోకేశ్, చంద్రబాబునును కోరుతున్నారు. మరి చంద్రబాబు, లోకేశ్ ఏ రకంగా స్పందిస్తారన్నది చూడాలి.

## భూజాన వేసుకొని నడిపించిన బొత్స

విజయవాడ, మార్చి 8, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రస్తుతం వైఎస్ఆర్‌సీపీ పరిస్థితి విచిత్రంగా మారింది. పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఒకవైపు, సీనియర్ నేత బొత్స సత్యనారాయణ మరో వైపు అన్నట్టుగా వ్యవహారం సాగుతోంది. ముఖ్యంగా అసెంబ్లీ సమావేశాల సమయంలో జగన్ అనుసరిస్తున్న తీరు సొంత పార్టీ క్యాడర్‌లోనే తీవ్ర అసహనానికి దారితీస్తోంది. రాష్ట్రంలో కీలకమైన చర్చలు జరుగుతున్నప్పుడు, ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన సమయంలో జగన్ రెడ్డి ఏపీలో ఉండకుండా బెంగళూరు ప్యాలెస్‌కే పరిమితం కావడం ఆయన పలాయన వాదానికి నిదర్శనమని సొంత పార్టీ వారే తేల్చేస్తున్నారు.అధినేత లేని లోటును భర్తీ చేస్తూ, మండలిలో ప్రభుత్వాన్ని ఢీకొట్టడంలో బొత్స సత్యనారాయణ అసలైన 'ఫైటర్'అనిపించుకున్నారు. అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో చేరినప్పటికీ, కోలుకున్న వెంటనే నేరుగా సభకు వచ్చి అధికార పక్షంపై విరుచుకుపడటం బొత్సలోని రాజకీయ పట్టుదలను చాటిచెబుతోంది. ఒకవైపు వయసు, మరోవైపు అనారోగ్యం ఉన్నా సరే.. బాధ్యత గల ప్రతిపక్ష నేతగా ఆయన చూపుతున్న చొరవ ఇప్పుడు వైఎస్ఆర్‌సీపీ శ్రేణుల్లో హాట్ టాపిక్ అయింది. అధినేత రారు.. సీనియర్ నేత అస్వస్థతలోనూ పోరాడుతున్నారు అనే చర్చ క్యాడర్‌లో బలంగా వినిపిస్తోంది.అసెంబ్లీకి వెళ్లడం ఇష్టం లేక, కూటమి సర్కార్ అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేకనో జగన్ రెడ్డి బెంగళూరుకు వెళ్లిపోవడం ఆయన రాజకీయ చేతకానితనాన్ని' సూచిస్తోంది. ప్రతిపక్ష నేతగా ఉండాల్సిన కనీస బాధ్యతను కూడా గాలికొదిలేసి, సోషల్ మీడియా పోస్టులకే పరిమితం కావడం కార్యకర్తలను నిరాశకు గురి చేస్తోంది. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం దెబ్బలు తింటున్న వారు, కేసులపాలవుతున్న వారు.. తమ నాయకుడు ఇలా పారిపోతుంటే ఎవరి కోసం పోరాడాలని ప్రశ్నించుకుంటున్నారు. జగన్ లోపించిన ధైర్యం, బొత్సలో స్పష్టంగా కనిపిస్తుండటంతో నాయకత్వ మార్పు గురించిన అంతర్గత చర్చలు మొదలయ్యాయి.రాజకీయాల్లో ఓటమి సహజం, కానీ ఓటమి తర్వాత మైదానం విడిచి పారిపోవడం నాయకత్వ లక్షణం అనిపించుకోదు. జగన్ రెడ్డి ఒకవైపు బెంగళూరులో విశ్రాంతి తీసుకుంటుంటే, బొత్స సత్యనారాయణ ఆసుపత్రి బెడ్ నుంచి వచ్చి సభలో గర్జిస్తున్నారు. ఈ పరిణామాలు వైఎస్ఆర్‌సీపీలో జగన్ పట్టు కోల్పోతున్నారనే సంకేతాలను ఇస్తున్నాయి. పార్టీ ఉనికిని కాపాడటానికి ఒక సీనియర్ నేత ప్రాణాలకు తెగించి పోరాడుతుంటే, వారసత్వంగా వచ్చిన అధికారాన్ని కాపాడుకోలేక జగన్ చేస్తున్న పలాయన ప్రదర్శన పార్టీని పాతాళానికి తొక్కేసే ప్రమాదం ఉంది.



# నిలిచిపోయిన రొయ్యల, చేపల కంటైనర్లు

విశాఖపట్టణం, మార్చి 8,యుద్ధ జ్వాలలు ఇప్పుడు తెలుగు రాష్ట్రాల రైతులకు ఆందోళన కలిగిస్తున్నాయి. మిడిల్ ఈస్ట్‌లో అమెరికా, ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు కేవలం పెట్రోల్ ధరలకే పరిమితం కాకుండా.. ఆంధ్రప్రదేశ్ ఆక్వా రంగాన్ని, తెలంగాణ పౌల్ట్రీ రంగాన్ని నిలువునా ముంచేస్తున్నాయి. గల్ఫ్, యూరప్ దేశాలకు వెళ్లాల్సిన సముద్ర ఉత్పత్తుల ఎగుమతులు అమాంతం ఆగిపోయాయి. తాజా నివేదికల ప్రకారం.. సుమారు 300 మిలియన్ డాలర్ల విలువైన సీ ఫుడ్ కంటైనర్లు వివిధ పోర్టుల్లో నిలిచిపోయాయి. ఈ భారీ నష్టంలో దాదాపు 60 శాతం వాటా ఒక్క ఆంధ్రప్రదేశ్‌దే కావడం ఆందోళనకరం. విశాఖపట్నం, ముంబై పోర్టుల నుంచి గల్ఫ్ దేశాలకు వెళ్లాల్సిన రొయ్యలు, చేపల కంటైనర్లు కదలడం లేదు. ఎర్ర సముద్రం, స్ట్రెయిట్ ఆఫ్ హోర్ముజ్ మార్గాల్లో దాడుల భయంతో షిప్పింగ్ నిలిచిపోయిందిఒకవైపు ఎగుమతులు ఆగిపోతుంటే.. మరోవైపు షిప్పింగ్ కంపెనీలు చార్జీలను రెట్టింపు చేశాయి. ఒక్కో కంటైనర్‌పై 1500 నుండి 4000 డాలర్ల వరకు ఎమర్జెన్సీ సర్‌చార్జీలు వసూలు చేస్తున్నాయి. ముఖ్యంగా రొయ్యలు పాడవకుండా ఉంచే రిఫ్రిజిరేటెడ్ కంటైనర్ల అద్దెలు విపరీతంగా పెరిగిపోయాయి. "అమెరికా టారిఫ్‌ల దెబ్బ నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న తరుణంలో.. ఈ యుద్ధం మా వెన్ను విరిచింది" అని సీ ఫుడ్ ఎక్స్‌పోర్టర్స్ అసోసియేషన్ తెలిపింది. కోల్డ్ స్టోరేజీలు నిండిపోవడంతో, స్థానిక మార్కెట్‌లో వ్యాపారులు కొనుగోళ్లు నిలిపివేశారు. దీనివల్ల పల్లెల్లో రొయ్యల ధరలు దారుణంగా పడిపోయే ప్రమాదం కనిపిస్తోంది.యుద్ధం ప్రభావం కేవలం సముద్ర ఉత్పత్తులపైనే కాదు మన పౌల్ట్రీ రంగంపై కూడా తీవ్రంగా పడింది. హైదరాబాద్, నామక్కల్ ప్రాంతాల నుంచి గల్ఫ్ దేశాలకు వెళ్లాల్సిన గుడ్ల ఎగుమతులు నిలిచిపోయాయి. ఎగుమతులు ఆగడంతో స్థానిక మార్కెట్‌లో గుడ్ల నిల్వలు పెరిగి, ధరలు పడిపోతున్నాయి. దీనివల్ల పౌల్ట్రీ రైతులకు రోజుకు కోట్లాది రూపాయల నష్టం వాటిల్లుతోంది. భారత హలాల్ మాంసం ఎగుమతుల్లో సగానికి పైగా వాటా గల్ఫ్ దేశాలదే. ఇప్పుడు ఇన్సూరెన్స్ రేట్లు పెరగడం, కంటైనర్లు ముంబై పోర్టులోనే ఆగిపోవడంతో వేలాది టన్నుల మాంసం పాడైపోయే పరిస్థితి ఏర్పడింది.పెట్రోల్ రేట్ల గురించి సామాన్యుడు భయపడుతుంటే.. అంతర్జాతీయ వాణిజ్య మార్గాలు మూసుకుపోవడంతో

తెలుగు రైతు తన పెట్టుబడి ఎక్కడ సముద్రం పాలవుతుందోనని బిక్కుబిక్కుమంటున్నాడు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎగుమతిదారులకు, రైతులకు అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.వెంకీ పెళ్లి సుబ్బి చావుకు వచ్చినట్లుంది అరటి రైతుల పరిస్థితి. ఎక్కడో అమెరికా ఇరాన్ పై దాడి చేసి యుద్ధం చేస్తుంటే ఆ ప్రభావం కర్నూలు జిల్లా అరటి రైతులకు తీవ్రంగా పడింది వారి పాలిట శాపంగా మారింది.ఉమ్మడి కర్నూలు జిల్లాలో రైతులు అరటి పంటలు భారీగా సాగు చేస్తున్నారు. నాలుగు నెలల క్రితం కన్ను ఒకటి వెయ్యి నుంచి 2000 ఉండేది. అరటి కోసే కూలీలకు కూడా ఆ ధర సరిపోక రైతులు ఎక్కడపడితే అక్కడ పారవేశారు. ఇంకా కొన్ని అయితే పశువులకు మేతగా వేశారు. ఆ తర్వాత పుంజుకుని టన్ను అరటి 25 వేల వరకు వెళ్ళింది. ఇరాన్ పై అమెరికా దాడి చేయకముందు వరకు ఆ ధర పలికింది. ఖర్చులన్నీ కూడా కరెంటు రైతులకు ఎకరాలు రెండు లక్షలకు పైగా మిగిలేది. గల్ఫ్ యుద్ధంతో ఒక్కసారిగా పడిపోయింది . టన్ను అరటి ధర 10 వేలు కూడా రావడం లేదని, రెండు మూడు రోజుల వివాదిలోని 60 శాతం పైగా ధర పడిపోవడం తప్ప రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇరాన్ సహా గల్ఫ్ కంట్రీస్ కి యుద్ధం కారణంగా ఆ దేశాలకి అరటి ఎగుమతులు నిలిచిపోవడంతో ధర పతనమైనట్టు వ్యాపారులు రైతులు చెప్తున్నారు. ధర కోసం వేచి చూస్తే పొలంలోని అరటి మాగిపోయే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు

# కిం కర్తవ్యం.. జగన్ అంతర్మధనం



విజయవాడ, మార్చి 8,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాజకీయ ప్రస్థానం ఇప్పుడు అత్యంత క్లిష్ట దశకు చేరుకుంది. అక్రమాస్తుల కేసులు, వివేకా హత్య కేసు విచారణ మరియు తాజా లిక్కర్ స్కామ్ పరిణామాలు ఆయనను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. విచారణ సంస్థలు దర్యాప్తును వేగవంతం చేయడంతో, జగన్ తన రాజకీయ భవిష్యత్తుపై తీవ్ర ఆందోళనలో ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది.గత కొంతకాలంగా ఏపీ రాజకీయాలకు దూరంగా ఉంటున్న జగన్, బెంగళూరు ప్యాలెస్‌కే పరిమితమవ్వడం వెనుక పెద్ద వ్యూహమే ఉందని తెలుస్తోంది. అక్కడ ఆయన నిర్వహిస్తున్న రహస్య సమావేశాలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. పబ్లిక్ లైఫ్‌లో కనిపించకుండా, తెర వెనుక ఎవరిని కలుస్తున్నారు? ఎందుకు కలుస్తున్నారు? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. తనపై ఉన్న కేసుల తీవ్రతను తగ్గించుకోవడానికి ఢిల్లీ స్థాయిలో ప్రభావం చూపగల మధ్యవర్తుల ద్వారా ఆయన భారీగా లాబీయింగ్ నడుపుతున్నట్లు సమాచారం.చట్టపరమైన చిక్కుల నుంచి బయటపడేందుకు జగన్ ఎంతటి రాజకీయ రాజీకైనా సిద్ధపడుతున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు. తన రక్షణ కోసం ఆయన పడుతున్న తాపత్రయం, క్షేత్రస్థాయిలో పార్టీ క్యాడర్‌ను ఆందోళనకు గురిచేస్తోంది. పార్టీ పరిస్థితి గందరగోళంలో ఉన్న సమయంలో అధినేత వ్యక్తిగత కేసుల కోసం ప్రాకులాడటంపై వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఒకప్పుడు బలమైన నేతగా ముద్ర వేయించుకున్న జగన్, ఇప్పుడు ప్రత్యక్ష పోరాటం కంటే తెర వెనుక రాజకీయాలకే మొగ్గు చూపుతుండటంతో ఆయన ఇమేజ్ మసకబారుతోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.అవినీతి కేసులు, దర్యాప్తు సంస్థల ఉచ్చు.. వెరసి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాజకీయ భవిష్యత్తు ఇప్పుడు ఒక అగమ్యగోచర స్థితిలో పడిందనే చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది. ఒకవైపు లిక్కర్ స్కామ్ సెగలు తాకుతుండటం, మరోవైపు వివేకా హత్య కేసు విచారణ కీలక దశకు చేరుకోవడం, వీటికి తోడు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న అక్రమాస్తుల కేసులు ఇప్పుడు కొలిక్కి వస్తుండటంతో జగన్ తీవ్ర ఆందోళనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ భయమే ఆయన్ని ఏపీ రాజకీయాలకు దూరం చేసి, బెంగళూరు ప్యాలెస్‌కే పరిమితమయ్యేలా చేస్తోందని తెలుస్తోంది.గత కొద్ది రోజులుగా జగన్ బెంగళూరు వేదికగా జరుపుతున్న రహస్య సమావేశాలు ఇప్పుడు పెద్ద ఎత్తున చర్చకు దారితీస్తున్నాయి. పబ్లిక్ లైఫ్ నుంచి అకస్మాత్తుగా మాయమై, అక్కడ ఎవరిని కలుస్తున్నారు? ఎందుకు కలుస్తున్నారు? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అధికారిక కార్యక్రమాలు లేకపోయినా, ఆయన అత్యంత రహస్యంగా కొందరు కీలక వ్యక్తులతో భేటీ అవుతున్నారని, తనపై ఉన్న కేసుల తీవ్రతను తగ్గించుకోవడానికి తెర వెనుక భారీ లాబీయింగ్ నడుపుతున్నారని సోషల్ మీడియాలో కథనాలు గుప్పుమంటున్నాయి. చట్టపరమైన చిక్కుల నుంచి తప్పించుకోవడానికి ఆయన చేయని ప్రయత్నం లేదని టాక్.ముఖ్యంగా ఢిల్లీ స్థాయిలో చక్రం తిప్పగల కొందరు మధ్యవర్తుల ద్వారా జగన్ రాయబారాలు నడుపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. విచారణ సంస్థల నుంచి తనకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు, అవసరమైతే రాజకీయంగా ఎలాంటి రాజీకైనా ఆయన సిద్ధపడుతున్నారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆయన బెంగళూరు నుంచి నేరుగా కొన్ని రహస్య ప్రాంతాలకు వెళ్లి, కీలక నేతలతో టచ్‌లోకి వెళ్తున్నారనే వార్తలు వైఎస్ఆర్‌సీపీ క్యాడర్‌ను కూడా కలవరపెడుతున్నాయి. పార్టీ పరిస్థితి గాలిలో దీపంలా ఉంటే, అధినేత మాత్రం తన వ్యక్తిగత కేసుల రక్షణ కోసం ప్రాకులాడటం పట్ల వ్యతిరేకత వ్యక్తమవుతోంది.జగన్ చుట్టూ ఇప్పుడు కేసుల ఉచ్చు గట్టిగానే బిగుసుకుంటోంది. గతంలో ఎన్నడూ లేనంతగా ఆయనలో వణుకు కనిపిస్తోందని, అందుకే ప్రత్యక్ష పోరాటం కంటే తెర వెనుక రాజకీయాలకే ఆయన మొగ్గు చూపుతున్నారని సమాచారం. రహస్య ఆపరేషన్లు ఆయనకు ఎంతవరకు ఊరట నిస్తాయనేది పక్కన పెడితే, ఒక బలమైన నాయకుడిగా ప్రజల్లో ఉన్న ఇమేజ్ మాత్రం ఈ పలాయన వాదం వల్ల మసకబారుతోంది. మరి లాబీయింగ్ ఫలిస్తుందా లేక చట్టం తన తాను చేసుకుపోతుందా అన్నది రాబోయే రోజుల్లో తేలనుంది.

## మహిళ ఉద్యోగిపై ఎంపిడివో చిందులు

కాకినాడ ,మహిళా దినోత్సవానికి ముందు రోజే మహిళా ఉద్యోగిపై కాకినాడ రూరల్ ఎంపిడిఓ సతీష్ వేధింపుల ఘటన బయటపడింది. తోటి ఉద్యోగుల ఎదుటే మహిళా ఉద్యోగిపై కేకలు, అరుపులు, తీవ్రంగా మందలించండంతో మహిళా ఉద్యోగి కూలబడిపోయింది. యూఎఫ్ఎస్ సర్వే సక్రమంగా చేయడంలేదని రమణయ్యపేట సచివాలయం మహిళా పోలీస్ పై ఆగ్రహావేశాలు ఎంపిడివో వ్యక్తం చేసారు. సస్పెండ్ చేస్తానని అప్పుడే మీరు సక్రమంగా పనిచేస్తారా? అంటూ మందలించారు. తోటి ఉద్యోగుల ముందే కించపరచడంతో మహిళా కానిస్టేబుల్ తీవ్రంగా మనస్థాపానికి గురైయింది. కించపరచడంతో ఎంపిడిఓ కార్యాలయం నుండి ఏడ్చుకుంటూ ఎక్కిఎక్కి ఏడ్చి కూలబడిపోయింది. మనస్థాపంతో ఫిట్స్ రావడం, నేలపై కూలబడిన మహిళా ఉద్యోగికి తోటి ఉద్యోగులు సఫర్యలు చేసారు

## భారత జట్టు విజయం

### తిరుపతిలో సంబరాలు

తిరుపతి,టి-20 వరల్డ్ కప్లో భారత్ మరోసారి తన సత్తా చాటింది. న్యూజిలాండ్పై ఘన విజయం సాధించిన టీం ఇండియాకు దేశవ్యాప్తంగా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విజయం నేపథ్యంలో తిరుపతి నగరంలో అభిమానులు సంబరాలు అంబరాన్నంటించారు. న్యూజిలాండ్పై భారత్ విజయం సాధించడంతో తిరుపతి నగరంలో క్రికెట్ అభిమానులు భారీగా సంబరాలు జరుపుకున్నారు. చిన్నా పెద్దా తేడా లేకుండా అభిమానులు వీధుల్లోకి వచ్చి బాణసంచా కాల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. కొందరు స్వీట్లు పంచుతూ టీం ఇండియాకు అభినందనలు తెలిపారు.టీం ఇండియా వరుసగా రెండోసారి ం-20 వరల్డ్ కప్పు కైవసం చేసుకోవడంతో అభిమానుల్లో ఆనందం రెట్టింపైంది. మొత్తం మీద ఇది భారత్కు మూడోసారి ం-20 వరల్డ్ కప్ విజయం సాధించింది..

## యువతులను రహస్యంగా ఫోటోలు తీస్తున్న యువకుడు అరెస్టు

మంగళగిరి,సీక్రెట్గా ఫొటోలు తీస్తున్న వ్యక్తిని రెడ్హ్యాండ్గా ఒక యువతి పట్టుకుంది. బస్ షెల్టర్ వద్ద వేచి ఉన్న విద్యార్థినులను అంజి అనే వ్యక్తి రహస్యంగా ఫొటోలు తీస్తుండగా ఓ యువతి గమనించింది. అతని ఫోన్ పరిశీలించగా అనేకమంది యువతుల ఫొటోలు, వీడియోలు బయటపడ్డాయి. మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాల మండలం తమ్మపూడి వద్ద ఘటన జరిగింది.

# తెరపైకి బీసీ రిజర్వేషన్ అంశం

విజయవాడ, మార్చి 9, కర్ణుడు పెళ్ళికి సవాలక్ష కారణాలు అన్నట్టు మొన్నటి ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ ఓడిపోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. ముఖ్యంగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అనేది దారుణంగా దెబ్బతీసింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని. దశాబ్దాల చరిత్ర కలిగిన ఆంధ్రప్రదేశ్లో పట్టాదారు పాసుపుస్తకాలపై ముఖ్యమంత్రి ఫోటో వేసుకోవడం ఎప్పుడూ లేదు. కానీ తొలిసారిగా జగన్మోహన్ రెడ్డి ఫోటో వేయడంతో ప్రజల్లో ఒక రకమైన అభద్రతాభావం ఏర్పడింది. దానిని హైలెట్ చేసుకుంటూ ముందుకు సాగింది కూటమి. ప్రజల్లో బలమైన చర్చ జరిగేందుకు పెద్ద ఎత్తున ప్రచారం నడిచింది. ప్రజల్లోకి ఆ అంశం బలంగా వెళ్లడం.. బాహాటంగా వ్యతిరేకించడంతో.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి దారుణ ఓటమి ఎదురైంది. ముఖ్యంగా తటస్తులు, ఏ పార్టీతో సంబంధం లేని వారు కూడా ఈ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను దారుణంగా వ్యతిరేకించారు. జగన్మోహన్ రెడ్డి పై ఉన్న భయంతో కూటమి పార్టీలకు ఓటు వేశారు.అయితే ఇప్పుడు సీన్ మారింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలోకి వచ్చింది. గతంలో కూటమి పట్టుకున్న ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ మాదిరిగా.. కూటమి ప్రభుత్వ వైఫల్యాన్ని పట్టుకోవాలని చూస్తోంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. కానీ కూటమి పట్టు చిక్కడం లేదు. దీంతో ఎంతవరకు కాపు రాజకీయం, అంబటి రాంబాబు లాంటి వారిపై కేసులతో ఇబ్బంది పెడుతున్నారని.. వైసీపీ నేతలను అరెస్టు చేస్తున్నారని.. రెడ్బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని ఆరోపణలు చేస్తున్నారు. ప్రజల్లోకి వెళ్లే బలమైన ఆయుధాన్ని మాత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టుకోలేకపోతోంది. ఇది నిజంగా ఆ పార్టీకి లోటు. అయితే అధికారపక్షంగా ఉన్న కూటమి ఎన్నికలకు అవసరమైన ప్రచార అస్త్రాలను ఇప్పటికే సంపాదించుకుంది. వాటితోనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని దెబ్బతీయాలని చూస్తోంది.టీటీడీ లడ్డు తయారీకి సంబంధించి నెయ్యి కల్తీ వ్యవహారం.. వచ్చే ఎన్నికల వరకు సజీవంగా ఉంచేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో నెయ్యి కల్తీ జరిపారు అన్నది ప్రత్యేక దర్యాప్తు బృందం తేల్చింది. కానీ ఎంతవరకు ప్రభుత్వ పెద్దలు చెప్పినట్టు జంతు కొవ్వు కలపలేదు కదా అని ప్రశ్నిస్తోంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. కానీ పామాయిల్ తో కూడిన రసాయనాలతో నెయ్యి తయారు చేశారని.. అసలు పాలతో తయారుచేసిన నెయ్యి కాదని సిట్ తేల్చింది. ఎంతవరకు జంతు కొవ్వు అన్న ఆరోపణ చేశారు కాబట్టి.. అందులో కలపలేదని సిట్ తేల్చింది కాబట్టి తామేదో బయటపడ్డామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. కానీ వైసీపీ హయాంలో తప్పు జరిగిందని మెజారిటీ ప్రజలు ఒక నిర్ణయానికి వచ్చారు. అందుకే ఈ అంశాన్ని సజీవంగా ఉంచాలని భావిస్తోంది కూటమి. వచ్చే ఎన్నికల్లో ఇదొక ప్రచార అస్త్రంగా మారుతుందని భావిస్తోంది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని హిందుత్వవాదంతో వచ్చే ఎన్నికల్లో దెబ్బతీయాలని చూస్తోంది కూటమి. అందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేసుకుంటుంది. ప్రస్తుతం వివిధ పీఠాధిపతులు, హిందూ మతానికి చెందిన పెద్దలు మీడియా ముందుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పై వ్యతిరేక ప్రచారం చేస్తున్నారు. ఏకంగా చిన్న జీయర్ స్వామి లాంటివారు అమరావతిని మార్చాలని కొందరు ప్రయత్నించారని.. భగవంతుడే కాపాడుకున్నాడంటూ వ్యాఖ్యానించారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. హిందుత్వవాదం ఎక్కడ వినిపిస్తే అక్కడ బిజెపి అనుబంధ సంస్థలు వాలిపోతాయి. ఇప్పుడు కేంద్రంలో బిజెపి నేతృత్వంలో ప్రభుత్వం పవర్ఫుల్ గా ఉంది. కచ్చితంగా వచ్చే ఎన్నికల నాటికి హిందుత్వవాదం అనేది ఏపీలో కచ్చితంగా ప్రభావం చూపుతుంది.మరోవైపు బీసీ రిజర్వేషన్ల అంశం అనేది కూటమికి ఒక ప్రచార అస్త్రంగా మారనుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో 32 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేసి ప్రజల్లోకి బలంగా వెళ్లనుంది కూటమి. 2021లో వైసీపీ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. అప్పుడు బీసీ రిజర్వేషన్లు అమలు చేసే అవకాశం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చిక్కింది. కానీ ఆ పని చేయలేదు. పైగా బీసీ వాదంతో ముందుకెళ్లిన జగన్మోహన్ రెడ్డిని దారుణంగా ఓడించారు బీసీలు. ఇప్పుడు రిజర్వేషన్లు ఖరారు చేయడం ద్వారా బీసీలను శాశ్వతంగా తనవైపు ఉంచుకోవాలని కూటమి బావిస్తోంది.

# ఎండాకాలం లో రాగి జావ..బార్లీ జావ- ఎవరికి ఏది మంచిది..!!



వేసవి మొదలైంది. అప్పుడే ఎండలు దంచికొడుతున్నాయి. తీవ్రమైన ఎండల వల్ల వడదెబ్బ, నీరసం, డీహైడ్రేషన్, కళ్లు తిరగడం, తలనొప్పి వంటి సమస్యలతో ఇబ్బందులు తప్పేలా లేవు. సరైన పోష్టికాహారం తీసుకోవటం ద్వారా ఎండల వల్ల ఈ సమస్యల నుంచి బయటపడవచ్చు. మరీ ముఖ్యంగా రాగి .. బార్లీ జావ తాగటం ఎండాకాలంలో ఎంతో మేలు చేస్తుంది. అయితే.. ఈ రెండు జావలు వేసవిలో శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. ఎవరికి ఏది మంచి చేస్తుందనేది నిపుణులు స్పష్టత ఇస్తున్నారు. వేసవిలో ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి. శరీరం డీ హైడ్రేట్ కాకుండా చూసుకోవటం చాలా అవసరం. ఈ సమయంలో కొబ్బరి నీళ్లు, చెరుకు రసాలతో పాటుగా శరీరానికి బలం ఇస్తూ వేసవి నుంచి కాపాడే జావలు తీసుకోవటం మంచింది. అందులో రాగి జావ.. బార్లీ జావతో ఎక్కువగా ప్రయోజనాలు ఉంటాయి. రాగుల్లో పుష్కలంగా కాల్షియం ఉంటుంది. ఇది ఎముకలు దృఢంగా ఉంచడంతో ఎంతగానో ఉపయోగపడుతుంది. ప్రోటీన్లు, విటమిన్లు, ఏ,బీ,సీ ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. జీర్ణశక్తి మెరుగుపడుతుంది. శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో ఉపయోగపడుతుంది. రాగుల్లో మినరల్స్ కూడా ఎక్కువగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల ఎముకలు బలంగా మారతాయి. అందుకే వయసు పెరిగిన వారు.. చిన్నపిల్లలు వీటిని రెగ్యులర్‌గా తీసుకోవాలి. రక్తహీనత నివారణకు, మధుమేహ నియంత్రణకు, బరువు తగ్గడానికి రాగులు సూపర్ ఫుడ్‌గా పనిచేస్తాయి. తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కారణంగా రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. ఆకలిని నియంత్రించి బరువు తగ్గడంలో సహాయపడుతుంది. వేసవిలో జావలతో ఆరోగ్య ప్రయోజనాలు రాగుల్లో ఆక్సలేట్లు ఎక్కువగా ఉంటాయి. కిడ్నీ స్టోన్స్ ఉన్నవారు, కిడ్నీ వ్యాధులు ఉన్నవారు అధికంగా రాగి జావ తీసుకోకూడదు. అదే విధంగా బార్లీ జావ సైతం వేసవిలో మంచి ఔషధం గా పని చేస్తుంది. ఒక కప్పు బార్లీ గింజలను ముందుగా నానబెట్టుకోవాలి. ఆ తర్వాత తగినన్నీ నీళ్లు పోసుకుని ఉడికించుకోవాలి. మజ్జిగ, ఉప్పు, జీకర్ర పొడి కలుపుకోవాలి. తాగేటప్పుడు నిమ్మరసం వేసుకుని తాగితే ఆరోగ్యానికి ఎంతో మంచిది. రుచి కావాలంటే దానిమ్మ గింజలను కూడా వేసుకోవచ్చు. బార్లీజావలో పీచు పదార్థాలు ఎక్కువ. అందుకే త్వరగా ఆకలి వేయదు. బరువును నియంత్రిస్తుంది. జలుబు వంటి సమస్య లను దూరం చేస్తుంది. అదే సమయంలో ఇప్పటికే పలు సమస్యలకు చికిత్స తీసుకుంటున్న వారు.. ప్రధానంగా మూత్రపిండాల సమస్యతో ఉన్న వారు మాత్రం వైద్యుడి సలహా మేరకు ఈ జావలను తీసుకోవటం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.




# రెగ్యులర్ గా కాఫీ తాగుతున్నారా- అయితే, ఇది తెలుసుకోవాల్సిందే..!!

ఉదయం లేవగానే చాలా మందికి గుర్తుకు వచ్చేది కాఫీ. కాఫీ తాగనిదే రోజూ గడిచిన భావన కూడా రాదు. రోజును ప్రారంభించడానికి, మధ్యాహ్నం వచ్చే అలసటను తగ్గించడానికి చాలా మంది కాఫీని తాగుతూ ఉంటారు. కాఫీ తాగిన 10 నుండి 15 నిమిషాల్లోనే శరీరంపై దాని ప్రభావం ప్రారంభమవుతుంది. కాఫీని మితంగా తీసుకోవాలని అందరికీ తెలుసు. కాఫీని మితంగా తీసుకోవడం ఎంత అవసరమో దానిని తీసుకునే సరైన సమయం కూడా అంతే ముఖ్యం. కాఫీ ఏ టైం లో తీసుకోవాలి.. లేచిన వెంటనే కాఫీ తాగితే వచ్చే సమస్యల పైన నిపుణులు స్పష్టత ఇస్తున్నారు. ఉదయం లేచిన వెంటనే కాఫీని తాగకూడదు. ఎందుకంటే ఉదయం సమయంలో శరీరంలో కార్టిసాల్ ఎక్కువగా ఉంటుంది. ఆ సమయంలో కాఫీ తాగడం వల్ల గాబరా, అతి ఉద్దీపన, కెఫిన్ ఎక్కువగా, త్వరగా అలవాటు పడడం వంటి సమస్యలు తలెత్తుతాయి. కనుక నిద్ర లేచిన ఒక గంట తరువాత మొదటి కాఫీని తీసుకోవడం మంచిది. అలాగే



మధ్యాహ్నం 1:00 నుంచి 3:00 గంటల మధ్య సమయంలో కూడా చాలా మంది కాఫీ తాగుతూ ఉంటారు. ఆ సమయంలో కాఫీ తాగితే అలసట తగ్గి ఉత్పాదకత పెరుగుతుంది. అయితే మధ్యాహ్నం తాగే కాఫీ రాత్రి నిద్రకు ఆటంకం కలగకుండా చూసుకోవాలి. ఇక వ్యాయామానికి ముందు కాఫీ తాగవచ్చు. ఇక సాయంత్రం లేదా రాత్రి సమయంలో కాఫీ తీసుకోకపోవడమే మంచిది. అలాగే రోజుకు 3 నుండి 4 కప్పుల కాఫీని మాత్రమే తీసుకోవాలి. పరిమితి అవసరం కాఫీ స్వల్పంగా మూత్రవిసర్జనను పెంచుతుంది. కనుక నీటిని ఎక్కువగా తాగాలి. కాఫీని ఎక్కువగా తీసుకునే వారు దానిలో చక్కెర, క్రీమ్ వంటి వాటిని వేసుకోకపోవడమే మంచిది. అదే విధంగా ఖాళీ కడుపుతో కాఫీని తీసుకోకకూడదు. అల్పాహారం తీసుకున్న తరువాత మాత్రమే కాఫీని తీసుకోవడం మంచిది. ఇక కాఫీని ఒకేసారి ఎక్కువగా తాగడానికి బదులుగా తక్కువ మొత్తంలో ఎక్కువసార్లు తీసుకోవాలి. కాఫీ తాగడం వల్ల మెదడు పనితీరు, శారీరక పనితీరు మెరుగు పడుతుంది. కాఫీలో శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. కాఫీ తాగడం వల్ల పార్కిన్సన్స్, అల్జీమర్స్, టైప్ 2 దయాబెటిస్ వచ్చే అవకాశాలు కూడా తక్కువగా ఉంటాయని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇక కాఫీ గరిష్ట ప్రయోజనాలు పొందాలంటే కాఫీని ఉదయం 9:30 నుండి 11:30 గంటల మధ్య తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

# కరివేపాకు హెయిర్ స్ప్రే.. ఇలా చేస్తే జుట్టు వద్దన్నా పెరుగుతుంది..!



ప్రస్తుతం జుట్టు రాలడం అనే సమస్య అందరినీ వేధిస్తోంది. ఆడ, మగ అని తేడా లేకుండా ఈ సమస్యను అందరూ ఫేస్ చేస్తున్నారు. మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, కాలుష్యం, ఒత్తిడి ఇలా అనేక కారణాల వల్ల జుట్టు రాలడం, లేదా చిన్న వయసులోనే తెల్ల జుట్టు రావడం సమస్య అనేకమందిని వేధిస్తోంది. అయితే ఈ సమస్యను పరిష్కరించుకోవడం కోసం అనేక రకాల షాంపోలు, ఇతర హెయిర్ ఆయిల్స్ వాడుతుంటారు. అయితే పలు కారణాల వల్ల ఈ సమస్య తగ్గకపోగా అధికమవుతూ వస్తోంది. అయితే ఇప్పుడు ఈ సమస్యకు వంటింట్లోనే బెస్ట్ చిట్కా ఉందని మీలో చాలా మందికి తెలియదు. మనం రోజూ వాడే పదార్థాలతోనే ఈ జుట్టు రాలుట సమస్యకు బెస్ట్ రెమెడీని తయారు చేసుకోవచ్చు. ప్రతి ఇంట్లో సులభంగా లభ్యం అయ్యే కరివేపాకుతో ఈ సూపర్ మెడిసిన్ ను తయారు చేసుకోవచ్చు. కరివేపాకులో అనేక ఔషధ గుణాలు ఉన్నాయి. కరివేపాకు జుట్టుకు చాలా మేలు చేస్తుంది. కరివేపాకును వాడటం వల్ల జుట్టును నల్లగా, మందంగా మారుతుంది. అంతేకాక జుట్టును ఒత్తుగా చేయడానికి కరివేపాకు ఎంతో సాయపడుతుంది. కరివేపాకులోని విటమిన్ సీ, ఐరన్, కాల్షియం, యాంటీ ఆక్సిండెంట్స్ అలాగే అమైనో యాసిడ్స్ కారణంగా జుట్టు రాలిపోవడం ఆగడమే కాకుండా.. జుట్టు మళ్లీ మందంగా, బలంగా మారుతుంది. మరి కరివేపాకుతో ఈ హెయిర్ స్ప్రే ను ఎలా తయారు చేసుకోవాలి..? కరివేపాకుతోపాటు ఇంకా ఏఏ పదార్థాలు కావాలి..? కరివేపాకు హెయిర్ స్ప్రే తయారీ విధానం ఏంటి..?కరివేపాకు నూనె తయారీకి ఒక గుప్పెడు కరివేపాకు రెమ్మలు, అర కప్పు కొబ్బరి నూనె తీసుకోవాలి. కొబ్బరి నూనెను ఓగిన్నెలో పోసి వేడి చేయాలి. ఆ తర్వాత దానిలో కరివేపాకు వేసుకోవాలి. అలా ఆకులు నల్లగా మారేంతవరకూ ఈ నూనెను తక్కువ మంట మీద ఉడికించుకోవాలి. ఆ తర్వాత గ్యాస్ ఆఫ్ చేసుకుని నూనెను చల్లబరచాలి. ఇప్పుడు ఆ నూనెను వడకట్టుకోవాలి. ఆ స్వచ్ఛమైన కరివేపాకు నూనెను గాలి దూరని ఓ గాజు సీసాలో నిల్వ చేసుకోవాలి. ఇక ఈ నూనెతో వారానికి 2-3 సార్లు తలకు మసాజ్ చేసుకోవాలి. అలా ఒక 1 గంటపాటు పెట్టుకుని ఆ తర్వాత కడిగేసుకోవాలి.

# ఎక్కువగా ఆలోచించడం వల్ల వచ్చే సమస్యలు ఇవే



చాలా మందికి చిన్న విషయాలకే ఎక్కువగా ఆలోచించే అలవాటు ఉంటుంది. అయితే దీన్ని చిన్న విషయం అని భావించి నిర్లక్ష్యం చేయకూడదని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే అతిగా ఆలోచించడం వల్ల మానసిక ఆరోగ్యంతో పాటు శారీరక ఆరోగ్యంపైనా ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉంది. ఈ విషయంపై వైద్య నిపుణులు కొన్ని ముఖ్యమైన విషయాలు చెబుతున్నారు.ఇప్పటి జీవనశైలిలో పని ఒత్తిడి, భవిష్యత్తు గురించి ఆందోళన, కుటుంబ బాధ్యతలు, రోజువారీ సమస్యలు వంటి కారణాలతో చాలా మంది ఎక్కువగా ఆలోచిస్తూ ఉంటారు. చిన్న విషయాలపైనా పదే పదే ఆలోచించడం వల్ల మనసుకు విశ్రాంతి దొరకదు. ఈ అలవాటు క్రమంగా రోజువారీ జీవితంలో భాగంగా మారిపోతుంది. నిపుణుల ప్రకారం, ఎక్కువగా ఆలోచించడం వల్ల మనసుతో పాటు శరీరంపైనా ప్రభావం పడుతుంది. మానసిక ఒత్తిడి ఎక్కువైతే శరీరంలోని హార్మోన్ల సమతుల్యత కూడా దెబ్బతింటుంది. దీంతో శరీర సాధారణ పనితీరు ప్రభావితమవుతుంది. ఎక్కువగా ఆలోచించడం వల్ల అలసట, ఆందోళన, ఒత్తిడి వంటి సమస్యలు ఏర్పడే అవకాశం ఉంటుంది.

### ఎక్కువగా ఆలోచించడం వల్ల వచ్చే సమస్యలు

వైద్య నిపుణుల ప్రకారం, ఎక్కువగా ఆలోచించడం వల్ల శరీరం, మనసు రెండూ ప్రభావితమవుతాయి. నిరంతర మానసిక ఒత్తిడి కారణంగా తలనొప్పి, అలసట, బలహీనత వంటి సమస్యలు రావచ్చు. కొందరికి నిద్రలేమి సమస్యలు కూడా ఎదురవుతాయి. రాత్రిపూట సరిగా నిద్రపట్టకపోవడం లేదా మధ్యలో మేల్కొనడం వంటి సమస్యలు కనిపించవచ్చు.అలాగే ఎక్కువగా ఆలోచించడం వల్ల పని లేదా చదువుపై దృష్టి పెట్టడం కూడా కష్టంగా మారుతుంది. కొందరికి ఆందోళన, అసహనం, చిరాకు వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. దీర్ఘకాలిక ఒత్తిడి జీర్ణక్రియ సమస్యలకు కూడా కారణమవుతుంది. కొన్నిసార్లు మానసికంగా అలసటగా అనిపించి శక్తి తగ్గినట్లు అనిపించవచ్చు. దీంతో రోజువారీ పనులు చేయడం కూడా కష్టంగా మారుతుంది.

### ఎలా నియంత్రించాలి?


జీవనశైలిలో కొన్ని మార్పులు చేసుకోవడం ద్వారా ఎక్కువగా ఆలోచించే అలవాటును తగ్గించుకోవచ్చు. ప్రతిరోజూ వ్యాయామం చేయడం, యోగా లేదా ధ్యానం చేయడం వల్ల మనసు ప్రశాంతంగా ఉంటుంది. అలాగే తగినంత నిద్రపోవడం, సమతుల్యమైన దినచర్యను పాటించడం కూడా చాలా ముఖ్యం. ఒత్తిడి లేదా ఆందోళన ఎక్కువకాలం కొనసాగితే వైద్యుడిని సంప్రదించడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

# బరువు తగ్గాలంటే చనా వెజ్ సలాడ్ ఇలా ట్రై చెయ్యండి!



ప్రస్తుతం సమాజంలో ఇబ్బంది పెడుతున్న అతిపెద్ద సమస్య ఊబకాయం. ఊబకాయం నుండి బయట పడాలి అనుకునేవారు ఆహారం విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా అన్నం తినడం దాదాపుగా తగ్గిస్తే, బరువును కంట్రోల్ చేయడానికి అవకాశం ఉంటుంది. అయితే అన్నానికి బదులుగా కడుపు నిండే విధంగా ఏం తినాలి అని ఆలోచించేవారు కేవలం పది నిమిషాల్లోనే తయారు చేసుకునే శనగల సలాడ్ ను ఒకసారి ట్రై చేయండి. సలాడ్ తయారు చేయడానికి కావలసిన పదార్థాలు శనగలు నానబెట్టి ఉడక పెట్టుకున్నవి- ఒక కప్పు కీర దోసకాయ- ఒకటి టమాటాలు- రెండు క్యాప్సికం- ఒకటి ఉల్లిపాయ- ఒకటి డ్రెస్సింగ్ కోసం బాదంపప్పు- నాలుగు జీడిపప్పు- రెండు ఫూల్ మఖానా - 10 గుమ్మడి గింజలు- 10 సన్ ఫ్లవర్ సీడ్స్ - 10 వెల్లుల్లిరెబ్బలు- 4 పచ్చిమిర్చి- ఒకటి కొత్తిమీర, పుదీనా- కొద్దిగా సాల్ట్- కొద్దిగా మిరియాలపొడి- కొద్దిగా ఆలివ్ ఆయిల్- ఒక స్పూను నిమ్మరసం- కొద్దిగా మరిన్ని కనుగొనండి వాతావరణ సమాచార సేవలు నోటిఫికేషన్ సేవలు తెలంగాణ వార్తలు గిజ్‌బాట్ సేవలు క్రీడలు తయారీ విధానం ముందుగా నానబెట్టుకున్న బాదంపప్పు, జీడిపప్పు, ఫూల్ ముఖాన, గుమ్మడి గింజలు, సన్ఫ్లవర్ సీడ్స్ తోపాటు వెల్లుల్లి రెబ్బలు పచ్చిమిర్చి కొత్తిమీర పుదీనా సాల్ట్ మిరియాల పొడి కొద్దిగా ఆలివ్ ఆయిల్ వేసి డ్రెస్సింగ్ కోసం పేస్ట్ తయారు చేసుకోవాలి. ఇందులో కొద్దిగా నిమ్మరసం పిండుకోవాలి. ఈ పేస్టును మనం చనా సలాడ్ లో ఉపయోగిస్తే చాలా బాగుంటుంది. మయనీస్ కి బదులుగా దీనిని ఉపయోగించడం ఆరోగ్యానికి మంచిది. ఖనీలివతీవట ఃఎ ఇలా చేస్తే సూపర్ శనగల సలాడ్ ఈ పేస్టు తయారు చేసుకున్న తర్వాత ఒక ప్లేట్లో కట్ చేసి పెట్టుకున్న కీర దోసకాయ ముక్కలు, టమాటాలు, క్యాప్సికం, ఉల్లిపాయ ముక్కలను వేసుకోవాలి. అందులోనే ఉడకబెట్టుకున్న శనగలను కూడా వేసి, తయారు చేసుకున్న పేస్టును కూడా వేసి బాగా మిక్స్ చేయాలి. కొద్దిసేపు దీనిని ఫ్రిజ్లో ఉంచి తింటే చాలా రుచికరంగా ఉంటుంది. ఇలా వండండి, అన్నం మెతుకు కూడా వదలరు నమ్మండి! మీ కడుపు నిండుగా ఉండటమే కాకుండా నోటికి మంచి రుచి ఈ సలాడ్ మీ ఆకలిని తీర్చడం మాత్రమే కాకుండా, రుచికి కూడా చాలా బాగుంటుంది.

# ఉపవాసం ఉంటే మెదడు వేగంగా పనిచేస్తుందా?



ప్రస్తుతం చాలా మంది బరువు తగ్గడం కోసం, అలాగే మెదడు చురుకుగా ఉండేందుకు అడపాదడపా ఉపవాసాన్ని అనుసరిస్తున్నారు. పాతకాలంలో ఖాళీ కడుపుతో ఉంటే మెదడు సరిగా పనిచేయదని అనుకునేవారు. కానీ తాజా పరిశోధనలు మాత్రం ఖాళీ కడుపుతో పని చేస్తే మెదడు వేగంగా పనిచేస్తుందని చెబుతున్నాయి. కొన్ని గంటలు ఉపవాసం ఉండటం వల్ల మెదడు మరింత అప్రమత్తంగా ఉండి, ఏకాగ్రత పెరుగుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. దీంతో పనిపై దృష్టి పెట్టడం సులభమవుతుందని, ఆలోచనా శక్తి కూడా మెరుగుపడుతుందని అంటున్నారు. ఇప్పుడు ఖాళీ కడుపుతో ఉండటం వల్ల కలిగే ముఖ్యమైన ప్రయోజనాలు ఏవో చూద్దాం..

### ఏకాగ్రత పెరుగుతుంది

మనకు ఆకలి వేసినప్పుడు శరీరం మరింత అప్రమత్తంగా పనిచేస్తుంది. పూర్వం మనుషులు ఆకలిగా ఉన్నప్పుడు వేటకు వెళ్లి ఆహారం సంపాదించేవారు. అందుకే ఆ సమయంలో మెదడు ఎక్కువగా చురుకుగా పనిచేస్తుంది. ఖాళీ కడుపుతో పనిచేస్తే పనిపై ఏకాగ్రత పెరుగుతుంది.

### మెదడు పనిచేయడానికి సహాయం

మన ఇంటిని శుభ్రం చేసుకున్నట్లే, ఉపవాసం సమయంలో శరీరం దెబ్బతిన్న కణాలను తొలగించే ప్రక్రియను ప్రారంభిస్తుంది. కొన్ని గంటలు ఆహారం తీసుకోకపోతే, శరీరానికి పాత, దెబ్బతిన్న కణాలను తొలగించడానికి అవకాశం లభిస్తుంది. దీంతో మెదడు ఆరోగ్యంగా, చురుకుగా ఉంటుంది.

### నేర్చుకునే శక్తి పెరుగుతుంది

ఖాళీ కడుపుతో ఉన్నప్పుడు మెదడులో నేర్చుకునే ప్రక్రియకు సహాయపడే ఒక ప్రత్యేక ప్రోటీన్ ఉత్పత్తి అవుతుంది. దీనిని కొందరు బ్రెయిన్ ఫర్టిలైజర్ అని కూడా అంటారు. ఇది జ్ఞాపకశక్తిని మెరుగుపరచి కొత్త విషయాలను త్వరగా నేర్చుకునే సామర్థ్యాన్ని పెంచుతుంది.

### అలసట తగ్గుతుంది

ఎప్పటికప్పుడు ఏదో ఒకటి తింటూ ఉంటే శరీరం బద్ధకంగా అనిపించవచ్చు. అడపాదడపా ఉపవాసం రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. దీంతో శరీరానికి స్థిరమైన శక్తి లభించి మధ్యాహ్నం అలసట తగ్గుతుంది.

### మానసిక క్రమశిక్షణ పెరుగుతుంది

ఉపవాసం శరీరానికి మాత్రమే కాదు, మనస్సుకు కూడా శక్తినిస్తుంది. ఆకలిని నియంత్రించడం నేర్చుకున్నప్పుడు మనలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ఈ క్రమశిక్షణ పని పట్ల నిబద్ధతను కూడా పెంచుతుంది.

### ఉపవాసం చేస్తే గుర్తుంచుకోవాల్సిన విషయాలు

పుష్కలంగా నీరు తాగాలి మొదటిసారి ఉపవాసం చేస్తుంటే చిన్న సమయంతో ప్రారంభించాలి. తల తిరుగుతున్నట్లుగా అనిపిస్తే వెంటనే ఏదైనా తినాలి. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. ఉపవాసం ముగిసిన తర్వాత వేయించిన లేదా ఎక్కువ తీపి ఉన్న ఆహారాల బదులు తేలికైన, పోషకాహారం తీసుకోవడం మంచిది.ఇలా సరైన విధంగా అడపాదడపా ఉపవాసం చేస్తే శరీరానికి, మెదడుకు మంచి ప్రయోజనాలు కలుగుతాయి.




# కప్‌ను ఆ ఇద్దరికీ అంకితమిచ్చిన గౌతం గంభీర్

ముంబై: 2026 టీ20 వరల్డ్‌కప్‌ను భారత్ కైవసం చేసుకున్నది. మూడోసారి టీ20 వరల్డ్‌కప్‌ను ఇండియా సొంతం చేసుకోవడం చరిత్రాత్మకం. తాజా టోర్నీకి టీమిండియా కోచ్‌గా గౌతం గంభీర్(తన బాధ్యతలు నిర్వర్తించాడు. సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని ఇండియన్ జట్టును గంభీర్ అద్భుతంగా తీర్చిదిద్దాడు. వాస్తవానికి గంభీర్ కోచింగ్ శైలిలో విమర్శలు వచ్చినా.. అతను మాత్రం తన వ్యూహాన్ని మార్చలేదు. అభిషేక్ లాంటి బ్యాటర్‌కు మళ్లీ మళ్లీ అవకాశాలు ఇస్తూ ప్రోత్సహించాడు. కీలకమైన దశల్లో జట్టులో మార్పు చేశాడు. మ్యాన్ ఆఫ్ ద సిరీస్ అవార్డు గెలిచిన సంజూ శాంసన్‌ను సరైన సమయంలో తుది జట్టుకు ఎంపిక చేశాడు. ఆటగాళ్లకు అధునాతన మెళకువల్ని నేర్పుతూ.. ఇండియన్ టీమ్‌ను పటిష్టంగా తీర్చిదిద్దాడు. అయితే ఆదివారం ఫైనల్ మ్యాచ్ ముగిసిన తర్వాత ప్రెస్ కాన్ఫరెన్స్‌లో గంభీర్ మాట్లాడు. వరల్డ్‌కప్‌ను ఇద్దరు మాజీ క్రికెటర్లకు అంకితం ఇస్తున్నట్లు చెప్పాడు.సోషల్ మీడియా కామెంట్లు చేసే వారి కోసం తన బాధ్యత వహించడం లేదని, కానీ ఛేంజ్ రూమ్‌లో ఉన్న 30 మంది కోసం బాధ్యతతో పనిచేసినట్లు గంభీర్ తెలిపాడు. ఓ జట్టు ఎంత ఉత్తమంగా ఉంటుందో.. కోచ్ కూడా అలాగే ఉంటారని, ఆటగాళ్లనే తనను కోచ్‌గా మార్చేశారని గంభీర్ అన్నాడు. అయితే ఈ సందర్భంగా తన సీనియర్లను గుర్తు చేసుకున్నాడు. 2024లో భారత జట్టు టీ20 వరల్డ్‌కప్ గెలిచిన సమయంలో కోచ్‌గా ఉన్న ద్రావిడ్‌ను గంభీర్ గుర్తు చేశాడు. ప్రస్తుతం బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు అధిపతిగా ఉన్న వీవీఎస్ లక్ష్మణ్‌ను కూడా గుర్తు చేశాడు. ఈ ట్రోఫీని ద్రావిడ్, లక్ష్మణ్‌కు అంకితం ఇవ్వనున్నట్లు గంభీర్ చెప్పాడు. జట్టును ఓ దశకు తీర్చుకువచ్చినందుకు రాహుల్ ద్రావిడ్‌కు.. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఆటగాళ్లను తీర్చిదిద్దుతున్న లక్ష్మణ్‌కు ఈ ట్రోఫీ దక్కుతుందన్నట్లుగా గంభీర్ తెలిపాడు.చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్, ఐసీసీ ఛైర్మెన్ జేషాకు కూడా థ్యాంక్స్ చెప్పాడు గంభీర్. తన వల్ల అజిత్ అగార్కర్ చాలా విమర్శలు ఎదుర్కోవాల్సి వచ్చిందని, కానీ అతను చాలా హుందాగా వ్యవహరించినట్లు తెలిపాడు. కివీస్, దక్షిణాఫ్రికాతో సిరీస్‌లు కోల్పోయిన సమయంలో జేషా తనకు ఫోన్ చేసి ధైర్యాన్ని ఇచ్చినట్లు చెప్పాడు. ఏకపక్షంగా సాగిన ఫైనల్లో ఇండియా 96 రన్స్ తేడాతో విజయం సాధించింది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఇండియా 5 వికెట్లు కోల్పోయి 255 రన్స్ చేసింది. అయితే చేజింగ్‌లో కివీస్ కేవలం 159 రన్స్ మాత్రమే చేసి చేతులెత్తేసింది.ఓడిపోతామన్న భయాన్ని వదిలేయాలని, నిర్మాణాత్మకంగా క్రికెట్ ఆడాలని, 120 పరుగులకే ఆలౌటైనా పర్వాలేదు, కానీ ధైర్యంగా ఆడాలని, ఆ ధైర్యంతోనే సెమీస్, ఫైనల్స్‌లో వరుసగా జట్టు 250 పరుగులు స్కోరు చేసినట్లు కోచ్ గంభీర్ తెలిపాడు. తనతో పాటు కలిసి పనిచేసిన సూర్యకుమార్‌ను కూడా గంభీర్ ప్రశంసించాదడు. తన జాబ్‌ను సూర్య సులువుగా మార్చేశాడని, అతనో నాయకుడని, ట్రోఫీలను సెలబ్రేట్ చేసుకోవాలని, వ్యక్తిగత మైలురాళ్లను కాదన్నారు. ఎన్నో ఏళ్లు వ్యక్తిగత మైలురాళ్లను సెలబ్రేట్ చేసుకున్నామని, కానీ ఇప్పుడు అలాంటి వ్యక్తిగత సంబరాలను ఆపేయాలని గంభీర్ అన్నాడు.




# ఫైనల్ మ్యాచ్‌లో గొడవ.. అతడిని నేను కావాలని కొట్టలేదు: అర్ష్‌దీప్ సింగ్




టీ20 ప్రపంచ కప్ 2026.. ప్రస్తుతం అందరి నోట 'మెన్ ఇన్ బ్లూ' ఘనత గురించే! వరుసగా పొట్టి ప్రపంచ కప్‌ను ఎత్తుకున్న జట్టుగా.. ఓవరాల్‌గా ముచ్చటగా మూడోసారి ట్రోఫీని ముద్దాడిన జట్టుగా.. టీమిండియా చరిత్ర సృష్టించింది. ఫైనల్‌లో న్యూజిలాండ్‌పై 96 పరుగుల తేడాతో గెలిచిన విషయం తెలిసిందే. అయితే మ్యాచ్ మధ్యలో జరిగిన ఓ గొడవ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. టీమిండియా యువ పేసర్ అర్ష్‌దీప్ సింగ్.. ఎప్పుడూ ప్రశాంతంగా ఉండే న్యూజిలాండ్ స్టార్ బ్యాటర్ డారిల్ మిచెల్‌తో గొడవపడ్డాడు.255 పరుగుల ఛేదనలో బరిలోకి దిగిన న్యూజిలాండ్ ఇన్నింగ్స్ ఆది నుంచి తడబడుతూ వచ్చింది. అయితే 11వ ఓవర్ వేసిన అర్ష్‌దీప్ సింగ్ బౌలింగ్‌లో డారిల్ మిచెల్ వరుసగా రెండు బంతులను సిక్సర్లుగా మలిచాడు. అప్పటికే వైడ్లు వేస్తూ.. వికెట్ కూడా తీయకపోవడంతో అర్ష్‌దీప్ కాస్త అగ్రెషన్‌కు గురయ్యాడు.ఈ నేపథ్యంలో అదే ఓవర్ ఐదో బంతికి నాన్‌స్ట్రైకర్ ఎండ్ వైపు మిచెల్ ఆడాడు. అయితే ఫాలో త్రులో బంతిని అందుకున్న అర్ష్‌దీప్ కోపంతో వికెట్ల వైపు త్రో విసిరాడు. ఆ బంతి నేరుగా వెళ్లి మిచెల్‌కు బలంగా తాకింది. క్రీజులో ఉన్నప్పటికీ తనపైకి బంతి విసరడంతో మిచెల్ తీవ్ర అసహనానికి గురయ్యాడు. అర్ష్‌దీప్ వైపు కోపంగా చూస్తూ..గట్టిగా అరుస్తూ అతడి వైపు వెళ్లాడు. అయినా అర్ష్‌దీప్ తొలుత క్షమాపణ చెప్పకుండా వెనక్కి నడవడంతో మిచెల్ మరింత ఆగ్రహం వ్యక్తం చేశాడు.వెంటనే సూర్యకుమార్ యాదవ్ జోక్యం చేసుకుని మిచెల్‌కు సర్దిచెప్పాడు.అంపైర్ కూడా అర్ష్‌దీప్‌ను పిలిచి హెచ్చరించాడు. అయితే ఓవర్ ముగిసిన తర్వాత అర్ష్‌దీప్ స్వయంగా మిచెల్ దగ్గరకు వెళ్లి క్షమాపణ చెప్పాడు. ఇద్దరూ షేక్ హ్యాండ్ ఇచ్చుకోవడంతో ఆ వివాదం అక్కడితో ముగిసింది. అయితే అర్ష్‌దీప్ సింగ్ ప్రవర్తనపై నెట్టింట్ విమర్శలు వస్తున్నాయి. కాగా ఈ మ్యాచ్‌లో అర్ష్‌దీప్ తన 4 ఓవర్ల కోటాలో 32 పరుగులిచ్చి ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు.

# పాకిస్థాన్‌కు వరుణ్ చక్రవర్తి సెటైర్.. మరోసారి టీ కప్పుతో ట్రోలింగ్

ఇంటర్నెట్ డెస్క్: టీ20 ప్రపంచ కప్ 2026ని టీమిండియా ముద్దాడటంలో మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిది కీలక పాత్ర. ఎప్పుడూ సైలెంట్‌గా ఎలాంటి హడావిడి లేకుండా ఉండే వరుణ్.. పాకిస్థాన్‌పై ట్రోల్ చేస్తాడని ఎవరైనా ఊహిస్తారా! ప్రస్తుతం వరుణ్ చక్రవర్తి సోషల్ మీడియాలో పెట్టిన 'టీ కప్' ఫొటో తెగ వైరల్ అవుతోంది. అభిమానులను నవ్వుల్లో ముంచెత్తుతోంది. ఇంతకీ వరుణ్ చేసిన ట్రోల్ ఏమిటంటే..ముచ్చటగా మూడోసారి టీ20 ప్రపంచ కప్‌ను టీమిండియా సగర్వంగా ముద్దాడిన విషయం తెలిసిందే. విజయానంతరం వరుణ్ చక్రవర్తి తన ఇన్‌స్టాగ్రామ్‌లో ట్రోఫీని పట్టుకుని టీ కప్పుతో సిప్ చేస్తున్న ఫోటోను షేర్ చేశాడు. ఈ ఫోటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇదే తరహా ఫోటోను ఆయన గతంలో కూడా షేర్ చేశాడు. ఆసియా కప్ 2025లో ఫైనల్ మ్యాచ్‌లో భారత్‌పై పాకిస్థాన్ ఘోర పరాజయం పాలైంది. అప్పటి పరిస్థితుల దృష్ట్యా ట్రోఫీ అందుకోకుండానే భారత ఆటగాళ్లు తిరిగి రావాల్సి వచ్చింది. ఆ సమయంలో పీసీబీ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీని తీసుకోవడం భారత జట్టు నిరాకరించింది. దీంతో చక్రవర్తి తన బెడ్‌పై ట్రోఫీ బదులుగా టీ కప్పు పెట్టుకుని ఫోటో తీసి సోషల్ మీడియాలో పెట్టాడు. తరువాత ఒక ఇంటర్వ్యూలో ఆ విషయం గురించి స్పందించాడు. 'ఆసియా కప్ ఫైనల్ గెలుస్తామనే నమ్మకం ముందే ఉంది. ట్రోఫీతో బెడ్‌పై ఫోటో తీసుకోవాలని ప్లాన్ చేశాను. కానీ ట్రోఫీ లేకపోవడంతో పక్కన ఉన్న కాఫీ కప్పుతోనే ఫోటో తీసుకున్నా' అని తెలిపాడు.ఇక ఈ వరల్డ్ కప్‌లో వరుణ్ చక్రవర్తి ప్రదర్శన మిశ్రమంగా నిలిచింది. మొత్తం టోర్నీలో 14 వికెట్లు తీసి అత్యధిక వికెట్లు సాధించిన బౌలర్లలో ఒకరిగా నిలిచినప్పటికీ.. మొత్తంగా 31 ఓవర్లలో 287 పరుగులు సమర్పించుకున్నాడు



# ఫోన్ రిపేర్‌కు ఇస్తే.. స్పాట్ ఫిక్సింగ్ బయటపడింది: పాక్ మాజీ ఆల్‌రౌండర్

కరాచీ: 2010లో లార్డ్స్ టెస్టు జరుగుతున్న సమయంలో పాకిస్థాన్ క్రికెటర్లు స్పాట్ ఫిక్సింగ్‌కు పాల్పడిన విషయం తెలిసిందే. ఆ ఘటన తర్వాత టెస్టు కెప్టెన్ సల్మాన్ భట్, ఫాస్ట్ బౌలర్ మొహమ్మద్ ఆమిర్, ఆసిఫ్‌పై ఐసీసీ అయిదేళ్ల వేటు వేసింది. అయితే ఆ స్పాట్ ఫిక్సింగ్ ఎలా బయటకు వచ్చిందన్న విషయాన్ని పాకిస్థానీ మాజీ ఆల్‌రౌండర్ అబ్దుల్ రజాక్ తెలిపాడు. ఆ సమయంలో జట్టు సభ్యుడిగా ఉన్న రజాక్.. లండన్‌లో జరిగిన ఘటన గురించి ఓటీవల ఓ పాకిస్థానీ టీవీ షోలో వెల్లడించాడు. లండన్‌లో తనకు ఓ మిత్రుడు తెలుసు అని, అతను మొబైల్ ఫోన్లు రిపేర్ చేస్తాడని, అయితే అతని వద్దకు మజహర్ మజీద్ అనే వ్యక్తి ఫోన్ రిపేర్ కోసం వచ్చాడని, రాత్రి పూట మజహర్ ఫోన్‌కు తెగ్ మెసేజ్‌లు వచ్చాయని, స్పాట్ ఫిక్సింగ్‌కు పాల్పడే అంశాల గురించి మజీద్‌తో పాటు ముగ్గురు పాక్ ప్లేయర్లు చర్చించుకున్నట్లు తెలిసిందని రజాక్ చెప్పాడు.ఫోన్ రిపేర్ చేసే తన మిత్రుడు ఆ మెసేజ్‌లను తనకు చూపించాడని, అయితే ఈ విషయాన్ని తాను అఫ్రిదికి చెప్పానని, ఎందుకంటే జట్టులో అతనే సీనియర్ సభ్యుడిని రజాక్ తెలిపాడు. ఫిక్సింగ్ గురించి తెలుసుకున్న అఫ్రిది.. బౌలర్ ఆమిర్‌ను తన తన రూమ్‌కు పిలిపించాడని, అప్పుడు అతని వయసు 18 ఏళ్లు మాత్రమే అని, తనను రూం బయట నిలబడమన్నాడని, ఆమిర్‌పై అఫ్రిది అరుస్తున్నట్లు తనకు తెలిసిపోయిందని, నిజం చెప్పాలంటూ గర్జించాడని, అబద్దాలు చెబుతున్న ఆమిర్ చెంపపై అఫ్రిది కొట్టినట్లు రజాక్ చెప్పాడు. ఆ తర్వాత ఏడ్చేసిన ఆమిర్ తన ఫిక్సింగ్ కుట్ర గురించి చెప్పాడన్నాడు.పాకిస్థాన్ క్రికెట్ బోర్డుకు ఈ విషయం తెలియడంతో.. టీం యాజమాన్యం తక్షణమే చర్యలు తీసుకున్నట్లు రజాక్ తెలిపాడు. ముగ్గురికి జరిమానా వేసి, క్రమశిక్షణ చర్య తీసుకోవాలని యాజమాన్యం భావించింది. అయితే ఈ విషయం ఐసీసీకి పొక్కడంతో.. క్రికెట్ మండలి ఆ ముగ్గురిపై నిషేధం విధించింది. యూకే క్రౌన్ కోర్టు జైలు శిక్ష కూడా వేసింది. ఆ శిక్ష తర్వాత భట్, ఆసిఫ్ మళ్లీ పాకిస్థాన్‌కు ఆడలేదు. ఆమిర్ ఒక్కడే తన వయసు దృష్ట్యా 2016 లో మళ్లీ క్రికెట్‌లోకి అడుగుపెట్టాడు. చివరిసారి 2024 ఐసీసీ మెన్స్ టీ20 వరల్డ్‌కప్ ఆడాడతను.



# గంభీర్, బుమ్రాపై ప్రత్యేక ప్రశంసలు కురిపించిన ధోనీ

ముంబై: 2026 టీ20 వరల్డ్‌కప్‌ను ఇండియా కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. ఆదివారం న్యూజిలాండ్‌తో జరిగిన ఫైనల్లో సూర్యకుమార్ సేన 96 రన్స్ తేడాతో ఘన విజయాన్ని నమోదు చేసింది. టీ20 వరల్డ్‌కప్ టైటిల్‌ను మూడోసారి చేజిక్కించుకున్న టీమిండియా చరిత్రసృష్టించింది. అయితే 2007లో ఇండియాకు టీ20 వరల్డ్‌కప్ అందించిన మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ.. ఇవాళ తన ఇన్‌స్టాగ్రామ్‌లో స్పందించారు. ప్రధాన కోచ్ గంభీర్‌తో పాటు బౌలర్ బుమ్రాపై ధోనీ తన మెసేజ్‌లో ప్రశంసలు కురిపించాడు. గంభీర్ తన కోచింగ్ నైపుణ్యంతో జట్టును విజయతీరాలకు తీసుకెళ్లినట్లు ధోనీ తన సందేశంలో పేర్కొన్నాడు. గంభీర్ తన బృందంతో అసాధారణ ప్రతిభను కనబరిచినట్లు తెలిపాడు. ఫైనల్లో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు గెలుచుకున్న జస్‌ప్రీత్ బుమ్రాను కూడా ధోనీ మెచ్చుకున్నాడు. బుమ్రా ఓ చాంపియన్ బౌలర్ అని తన మెసేజ్‌లో పేర్కొన్నాడు. బుమ్రా గురించి ఏమీ చెప్పకపోవడమే గొప్ప విషయమన్నాడు. భారత జట్టు అత్యద్భుతంగా రాణించిందని, అహ్మదాబాద్‌లో చరిత్ర సృష్టించారని, భారత బృందానికి, సపోర్ట్ స్టాఫ్‌కు తన మెసేజ్‌లో ధోనీ కంగ్రాట్స్ తెలిపాడు.అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో ఆదివారం రాత్రి న్యూజిలాండ్‌తో జరిగిన ఫైనల్ పోరులో న్యూజిలాండ్‌ను 96 పరుగుల తేడాతో మట్టికరిపించి ట్రోఫీని నిలబెట్టుకుంది టీమిండిచా. డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగిన భారత్‌కు ఇది వరుసగా రెండో వరల్డ్ కప్ (2024 తర్వాత) కాగా స్వదేశంలో ఈ ట్రోఫీ గెలిచిన మొదటి జట్టుగా రికార్డు సాధించింది. ఫైనల్‌లో సంజూ శాంసన్ (46 బంతుల్లో 89, 5 ఫోర్లు, 8 సిక్స్‌లు), ఇషాన్ కిషన్ (25 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లు), అభిషేక్ శర్మ (21 బంతుల్లో 52, 6 ఫోర్లు, 3 సిక్స్‌లు) విధ్వంసకర మెరుపులతో భారత్.. 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 255 పరుగుల రికార్డు స్కోరు చేసింది. ఛేదనలో బుమ్రా (4/15) పేస్ పదునుకు తోడు అక్షర్ పటేల్ (3/27) స్పిన్ మాయతో కివీస్ 19 ఓవర్లలో 159కే కుప్పకూలింది. టిమ్ సీఫర్ట్ (26 బంతుల్లో 52, 2 ఫోర్లు, 5 సిక్స్‌లు) టాప్ స్కోరర్ కాగా కెప్టెన్ మిచెల్ శాంట్నర్ (35 బంతుల్లో 43, 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) మినహా మిగిలినవారంతా నిరాశపరిచారు. బుమ్రాకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్', శాంసన్‌కు(321 పరుగులు) 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ' అవార్డులు దక్కాయి.



# వారి నిర్ణయాలు అద్భుతం.. టీమిండియాపై పాక్ దిగ్గజం ప్రశంసలు

టీ20 ప్రపంచ కప్ 2024 విజయం తర్వాత భారత క్రికెట్ జట్టులో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. ముఖ్యంగా కోచ్‌గా ఉన్న రాహుల్ ద్రవిడ్ స్థానంలో గౌతమ్ గంభీర్ బాధ్యలు చెప్పాడు. అదే సమయంలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా పొట్టి ఫార్మాట్‌కు వీడ్కోలు పలికారు. కొత్త జట్టు, సరికొత్త విధానాలతో ముందుకెళ్లిన భారత్.. ప్రస్తుతం వరుసగా రెండోసారి టీ20 ప్రపంచ కప్‌ను ముద్దాడింది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ క్రికెట్ దిగ్గజం షోయబ్ అక్తర్ భారత క్రికెట్ వ్యవస్థను ప్రత్యేకంగా కొనియాడాడు. రోహిత్, విరాట్ వంటి దిగ్గజాలు లేకుండా యువ ప్లేయర్లకు అవకాశం ఇవ్వడంపై ఆయన స్పందించాడు.'భారత్ విజయానికి ప్రధాన కారణం వారి విధానం, వ్యవస్థ. ముఖ్యంగా టీమ్ మేనేజ్‌మెంట్ తీసుకున్న నిర్ణయాలు అద్భుతం. బీసీసీఐ క్రికెట్ వ్యవస్థపై భారీగా పెట్టుబడులు పెట్టింది. రంజీ ట్రోఫీ ఆడే యువ ఆటగాళ్లకు అవకాశాలు కల్పించింది. గౌతమ్ గంభీర్.. తనపై వచ్చిన విమర్శలను పట్టించుకోకుండా యువ ప్లేయర్లపై నమ్మకం ఉంచాడు. అభిషేక్ శర్మ వంటి ప్లేయర్లు ఎంతో పరిపక్వత చూపించారు. వారు ఎంతో నేర్చుకోవాల్సి ఉంది. అలాగే సంజు శాంసన్‌పై గంభీర్ పెట్టిన నమ్మకం జట్టుకు ఎంతో మేలు చేసింది.కోహ్లీ, రోహిత్ శర్మ 2024 ప్రపంచ కప్ గెలిచిన తర్వాత టీ20లకు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. కొత్త జట్టును నిర్మించేందుకు భారత జట్టు ముందుకు సాగిందని అక్తర్ వ్యాఖ్యానించాడు. 'రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి దిగ్గజాలు లేకుండానే భారత్ బరిలోకి దిగింది. ఆ నిర్ణయం సరైందని ఇప్పుడు ఫలితాలే చెబుతున్నాయి. ప్రతిభ ఆధారంగా అవకాశాలు ఇస్తే విజయాలు వస్తాయని భారత్ నిరూపించింది. యువ ప్లేయర్లకు అవకాశాలు ఇవ్వడం వల్లే ఈ విజయం సాధ్యమైంది. మరో ప్రపంచ కప్‌ను కూడా టీమిండియానే గెలుస్తుంది. డగౌట్‌లో రోహిత్ శర్మ, ధోనీ నిలబడటం చూస్తే చాలా ఆనందంగా అనిపించింది' అని అక్తర్ పేర్కొన్నాడు.





# సినిమా



# ఉస్తాద్‌కు ఊఎస్‌లో భారీ బుకింగ్స్

## గంటల్లోనే 50 వేల డాలర్లకు పైగా కలెక్షన్లు

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా దర్శకుడు హరీష్ శంకర్ తెరకెక్కిస్తున్న మాస్ చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రం ఇప్పటికే భారీ అంచనాలు సృష్టించింది. ఈ సినిమాలో హీరోయిన్లుగా శ్రీలీల, రాశీ ఖన్నా నటిస్తున్నారు. విడుదలకు ముందే ఈ సినిమా పలు రికార్డులను సృష్టించేలా దూసుకెళ్తోంది. ఇటీవల ఓవర్సీస్ మార్కెట్‌లో కూడా ఈ సినిమాకు మంచి డిమాండ్ ఏర్పడింది. ముఖ్యంగా అమెరికాలోని నార్త్ అమెరికా ప్రాంతంలో 'ఉస్తాద్ భగత్ సింగ్'కు మంచి స్పందన లభిస్తోంది. ఇప్పటికే అక్కడ ప్రీమియర్ షోల బుకింగ్స్ ప్రారంభం కాగా, కొన్ని గంటల్లోనే ఈ సినిమా 50 వేల డాలర్లకు పైగా గ్రాస్ వసూలు చేయడం విశేషం. ఇది కేవలం ప్రారంభం మాత్రమే అని సినీ వర్గాలు భావిస్తున్నాయి. పవన్ కళ్యాణ్‌కు విదేశాల్లో ఉన్న భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ దృష్ట్యా, రాబోయే రోజుల్లో బుకింగ్స్ మరింత పెరిగే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యంగా సినిమా కంటెంట్ బలంగా ఉంటే, నార్త్ అమెరికా మార్కెట్‌లో భారీ వసూళ్లు సాధించే అవకాశముందని అంచనా వేస్తున్నారు. ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకులు దేవి శ్రీ ప్రసాద్, థమన్ సంగీతం అందిస్తున్నారు. భారీ నిర్మాణ విలువలతో ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ? హరీష్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమా పై అభిమానుల్లో ఇప్పటికే భారీ క్రేజ్ నెలకొంది. మాస్ యాక్షన్ ఎంట్టంల్గ÷నర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. విడుదలకు ముందే ఓవర్సీస్‌లో మంచి బిజినెస్ సాధించడంతో, బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా ఎలాంటి రికార్డులు సృష్టిస్తుందో చూడాలని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఓజీ చిత్రం తర్వాత పవన్ కళ్యాణ్ నుండి వస్తున్న ఈ సినిమా ప్రభంజనాలు సృష్టించడం ఖాయం అని అంటున్నారు.




# చిన్న పిల్లలపై అత్యాచారాలు అరికట్టాల్సిందే

## సరస్వతి సినిమా ప్రమోషన్స్‌లో వరలక్ష్మీ శరత్ కుమార్





తెలుగు, తమిళ సినీ పరిశ్రమల్లో క్యారెక్టర్ ఆర్టిస్టుగా మంచి గుర్తింపు పొందిన వరలక్ష్మీ శరత్ కుమార్ తాజాగా చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. ఇటీవల ఆమె ప్రధాన పాత్రలో నటిస్తూ దర్శకత్వం వహించిన సరస్వతి సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో చిన్నారులపై జరిగే అత్యాచారాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్నపిల్లలపై జరుగుతున్న లైంగిక దాడులు సమాజానికి పెద్ద ప్రమాదంగా మారుతున్నాయని ఆమె అన్నారు. అలాంటి నేరాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. 'చిన్న పిల్లలను హరాస్ చేసే వాళ్లను, అత్యాచారం చేసే వాళ్లను అసలు వదిలిపెట్టకూడదు. వాళ్లకు సాధారణంగా మరణశిక్ష ఇవ్వడం సరిపోదు. అలాంటి వాళ్లకు మరింత కఠినమైన శిక్షలు ఉండాలి, కట్ చేసి పడేయాలి' అని వరలక్ష్మి పేర్కొనా న్నరు. నేను ఎప్పుడైనా ముఖ్యమంత్రి అయితే రేప్ లాంటి నేరాలకు పాల్పడే అబ్బాయిలకు కఠినమైన శిక్ష విధించేలా ప్రత్యేక చట్టం తీసుక ువస్తాను. అప్పుడు అలాంటి నేరాలు చేయడానికి కూడా వాళ్లు భయప డతారు. సమాజంలో ఆ భయం రావాలి అని ఆమె అన్నారు. అదే సమ యంలో పిల్లల భద్రత విషయంలో తల్లిదండ్రులు కూడా జాగ్రత్తగా ఉ ండాలని వరలక్ష్మి సూచించారు. చిన్నారులకు చిన్నప్పటి నుంచే 'గుడ్ టచ్', 'బ్యాడ్ టచ్' గురించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. పిల్లలకు ధైర్యం ఇవ్వడం, ఏదైనా తప్పు జరిగితే చెప్పేలా వారికి నమ్మకం కల్పించడం ఎంతో ముఖ్యమని ఆమె అభిప్రాయపడ్డారు. ఇక వరలక్ష్మి శరత్‌కుమార్ నటించిన సరస్వతి సినిమా చిన్నారులపై జరుగుతున్న లైంగిక దాడుల నేపథ్యంలో రూపొందిన సామాజిక అంశాలతో కూడిన చిత్రంగా తెరకెక్కింది. ఆమె దర్శకురాలిగా కూడా కొత్త ప్రయాణాన్ని ప్రారంభించారు. ప్రస్తుతం ఈ సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న ఆమె చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.





# చిత్ర పరిశ్రమలో ట్రోల్స్ పెద్ద పదం

## ఇప్పుడిప్పుడే అలవాటు పడుతున్నా



విమర్శల నుంచి నేను చాలా నేర్చుకున్నానంటోంది హీరోయిన్ ప్రియాంక అరుళ్ మోహన్. 'మేడ్ ఇన్ కొరియా' సినిమాతో త్వరలోనే వీక్షకులందరికీ కొరియా సంస్కృతిని పరిచయం చేసే తమిళ అమ్మాయిగా ఓటీటీలో సందడి చేయనుంది. ఈ సందర్భంగా తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె సామాజిక మాధ్యమాల్లో తనపై వస్తున్న ట్రోల్స్ గురించి స్పందించింది. 'సోషల్ మీడియాలో 'ట్రోల్స్' అనేది చాలా పెద్ద పదం. గతం గురించి ఆలోచించడం నాకు ఇష్టం లేదు. కానీ, ఇది చిత్రపరిశ్రమ. అనిశ్చితమైన పరిస్థితులు ఎదురవుతాయి. ఇక్కడ ఎవరికైనా ఏదైనా జరగొచ్చు. నేను దాని నుంచే చాలా నేర్చుకున్నాను. సహజంగానే ట్రోల్స్ బాధించినా ఎదగడానికి తోడ్పడతాయి. కొన్నిసార్లు మీరు పడిపోతేనే పైకి రావడానికి అలాంటివి సహాయపడతాయి. నేను ఇలాంటి ప్రతికూల పరిస్థితులను సానుకూలంగా మార్చుకుంటూ కెరీర్‌ని ముందుకు తీసుకెళ్లాలనుకుంను' అని చెప్పింది. గతంలో ప్రియాంక తనపై కొందరు ఉద్దేశపూర్వకంగానే ట్రోల్స్ చేస్తున్నట్లు వెల్లడించిన సంగతి తెలిసిందే.

# త్రిషకు పార్తీబన్ క్షమాపణలు



ఇటీవల చెన్నైలో జరిగిన ఓ ఈవెంట్‌లో త్రిషను ఉద్దేశించి నటుడు, దర్శకుడు పార్తిబన్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. దీనిపై త్రిష కూడా పరోక్షంగా స్పందించడంతో ఆయన మరో పోస్ట్ పెట్టారు. ఈ విషయంలో జరిగినదంతా తప్పుగా భావించారు. ఇప్పుడు నాకు పశ్చాత్తాపపడటం తప్ప మరో మార్గం లేదని తన పోస్ట్‌లో రాశారు. దీంతో ఈ వివాదానికి ఫుల్‌స్టాప్ పడినట్లు అయింది. అసలేం జరిగిందంటే.. గత కొన్ని రోజులుగా త్రిష ప్రేమకు సంబంధించిన రూమర్స్ వైరల్ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆమె కోలీవుడ్ అగ్ర కథానాయకుడు విజయ్‌తో కలిసి ఓ వివాహ వేడుకకు హాజరుకావడం ఆ వార్తలకు మరింత బలం చేకూరింది. ఓ ఈవెంట్‌లో త్రిష గురించి పార్తిబన్ మాట్లాడుతూ.. ఆమె కొన్ని రోజులు ఇంట్లోనే ఉండటం మంచిది. ఎందుకంటే ఆమె బయటకు వస్తే ఎక్కడ లేని సమస్యలు వస్తున్నాయని అన్నారు. ఈ వ్యాఖ్యలపై త్రిష పరోక్షంగా స్పందించారు. 'చేతిలో మైక్ ఉంది కదా అని మాట్లాడితే కామెడీ అవ్వదు. అది కేవలం మూర్ఖత్వమే' అని పోస్ట్ పెట్టారు.



# సల్మాన్‌కు జోడీగా నయనతార



దక్షిణాదిన అగ్రస్థానంలో ఉన్న కథానాయిక ఎవరంటే.. 'నయనతార' అని టక్కున చెప్పేస్తారు. పారితోషికం పరంగా కూడా నయనే నంబర్ వన్. ప్రస్తుతం ఆ భాష, ఈ భాష అని లేకుండా, అన్ని భాషల్లోనూ సినిమాలు చేస్తూ సత్తా చాటుతున్నది నయనతార. మెగాస్టార్‌తో ఆమె రీసెంట్ హిట్ 'మన శంకర వరప్రసాద్‌గారు' టాలీవుడ్ రీజనల్ సినిమాల్లో నంబర్‌వన్ హిట్‌గా నిలిచింది. ప్రస్తుతం బాలకృష్ణ 'ఎన్‌బికె 111'లో కథానాయికగా నటిస్తున్నది నయనతార. ఇక తమిళంలో అయితే.. ఆమె చేతిలో చాలా సినిమాలున్నాయి. ఇదిలావుంటే.. రీసెంట్‌గా ఓ బాలీవుడ్ సినిమాకు నయన్ సైన్ చేసినట్టు విశ్వసనీయంగా తెలిసింది. బాలీవుడ్ సూపర్‌స్టార్ సల్మాన్‌ఖాన్ హీరోగా రూపొందనున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రానికి టాలీవుడ్ డైరెక్టర్ పైడిపల్లి వంశీ దర్శకుడు. దిల్‌రాజు నిర్మిస్తారట. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే రానున్నది. ఇక నయన్ నటించిన తమిళ చిత్రం 'ముక్తీ అమ్మన్' సమ్మర్‌లో విడుదల నుంది.

Printed and Published and Owned by Dr. K. HARINATHA REDDY on behalf of Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications, D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From Abhyudaya Publications, D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940, e-mail: sreechakratelugu@gmail.com.